WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 229 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శనివారం 16 ఆగస్టు 2025 | వెల : 2-00

## స్త్రీశక్తితో మహిళలకు
# ఆర్థిక స్వాతంత్ర్యం



- ఉచిత బస్సు పథకం ప్రారంభం
- అన్నగా కానుక ఇస్తున్నా
- సూపర్ సిక్స్ సూపర్ హిట్
- ముస్ముందు బస్సుల్లో మహిళా డ్రైవర్లు
- 'ప్రతి మహిళ, యువతి ఉద్యోగాలకు రూపాయి ఖర్చులేకుండా బస్సుల్లో వెళ్లొచ్చు.
- ఉపాధి పనులకు, కూలిపనులకు వెళ్లేవారు ఉచితంగా ప్రయాణించవచ్చు'
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

స్వర్ణసాగరం అమరావతి


స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని ప్రారంభించి.. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించామని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రతి ఆడబిడ్డ రాష్ట్రంలో ఏ ప్రాంతానికైనా స్వేచ్ఛగా వెళ్లే అధికారమిచ్చామన్నారు. సూపర్ సిక్స్ అని నాడు చెబితే నమ్మలేదని, ఈరోజు సూపర్‌హిట్ అయిందని గర్వంగా చెబుతున్నా అని పేర్కొన్నారు. 'ప్రతి మహిళ, యువతి ఉద్యోగాలకు రూపాయి ఖర్చులేకుండా బస్సుల్లో వెళ్లొచ్చు. ఉపాధి పనులకు, కూలిపనులకు వెళ్లేవారు ఉచితంగా ప్రయాణించవచ్చు' అని అన్నారు. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌లు శుక్రవారం ఉండవల్లి నుంచి - మిగతా3లో



## హైకోర్టు కంటే సుప్రీంకోర్టు ఎక్కువ కాదు
# తక్కువ కాదు

- సుప్రీంకోర్టు, హైకోర్టు రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థలు
- ఇవి రెండూ ఒకదానికొకటి ఎక్కువ కాదు, తక్కువ కాదు
- స్పష్టం చేసిన సీజేఐ బీఆర్ గవాయ్
- సుప్రీంకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులను, హైకోర్టు న్యాయమూర్తుల పదవి కోసం పరిగణించాలని విజ్ఞప్తి

## కిశ్త్వాడ్‌లో 60కు చేరిన మృతులు



- 69 మంది ఇప్పటికీ గల్లంతు
- బాధితులను ఆదుకుంటాం: ప్రధాని
- రెండోరోజూ యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు
- మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం



## నాగాలాండ్ గవర్నర్ గణేశన్ కన్నుమూత

- ఆగస్టు 8వ తేదీన తలకు తగిలిన గాయంతో ఆస్పత్రిలో చేరిక
- గణేశన్ భౌతికాయాన్ని రాజకీయ నాయకులు, బంధువులు సందర్శనార్థం నేడు ఆయన ఇంటివద్ద ఉంచనున్నారు.
- బీజేపీకి జాతీయ స్థాయిలో వైస్ ప్రెసిడెంట్‌గా కూడా సేవలందించారు.



## డిస్కమ్‌లలో 2,511 పోస్టుల
# భర్తీకి గ్రీన్ సిగ్నల్

విద్యుత్తు సంస్థల్లో మొత్తం ఖాళీలు 7,142 2018 తర్వాత భర్తీకి నోచుకోని వైనం అవసరమైన మేర ఖాళీల భర్తీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం

## స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో
# పాలన కొనసాగిస్తున్నాం

కాకినాడలో జాతీయ జెండాను ఎగరవేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

స్వాతంత్ర్య వేడుకలకు భార్య అన్నా లెజినోవాతో కలిసి పవన్ హాజరు



స్వర్ణసాగరం కాకినాడ

బ్రిటిష్ వారు ప్రజల్ని విభజించి ఎలా పాలించారో, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనూ అలాంటి పాలనే కొనసాగిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? అన్నారు. 2019 నుంచి 2024 వరకు ఉన్న కాలాన్ని చీకటి రోజులుగా ఆయన అభివర్ణించారు. కాకినాడ పోలీస్ పరేడ్?లో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఎగరవేశారు. కాకినాడలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భార్య అన్నా లెజినోవాతో కలిసి పవన్ హాజరయ్యారు. ఎంతోమంది మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్ర్యం అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పవన్ తెలిపారు. - మిగతా3లో



## దేశానికి రక్షణగా..
# మిషన్ సుదర్శన్ చక్ర

- వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది
- ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా
- ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉంది
- దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోంది
- మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం
- జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు.. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు

2లో

## కూటమి ప్రభుత్వానిది
# ఆల్‌టైం రికార్డు



- అభివృద్ధిలో మేటి.. సంక్షేమంలో సరిసాటి
- ఏడాది పాలనలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం
- స్వాతంత్ర్య దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- వచ్చే ఏడాదికి వంశధార, వెలిగొండ ప్రాజెక్టులు పూర్తి
- పోలవరం ప్రాజెక్టు పనుల్ని 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం
- హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులను వంద రోజుల్లో పూర్తి చేసి రికార్డు సృష్టించాం

స్వర్ణసాగరం అమరావతి

'కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు. అభివృద్ధికి అడ్డులేదు. సుపరిపాలనకు పోటీ లేదు. ఇది రికార్డు. ఇదే ఆల్ టైం రికార్డు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని, ఏపీ బ్రాండ్‌ను సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. తవ్వేకొద్దీ వాళ్లు చేసిన అప్పులు, అక్రమాలు బయటపడుతున్నాయన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో సీఎం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం ప్రసంగించారు. బీసీ రిజర్వేషన్‌ను తిరిగి 34 శాతానికి పెంచడానికి కృషి స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచడానికి కృషి చేస్తున్నాం. ఎస్సీల సంక్షేమానికి గత బడ్జెట్‌లో రూ.20,281 కోట్లు కేటాయించాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం. ఏజెన్సీ ప్రాంతాల్లో కొత్తగా ఐదు మల్టీస్పెషాలిటీ హాస్పిటళ్లు నిర్మిస్తున్నాం. రూ.వెయ్యి కోట్లతో రహదారుల నిర్మాణం చేపట్టాం. నిర్మాణం పూర్తయిన మూడు లక్షల ఇళ్లను త్వరలో లబ్ధిదారులకు అందజేస్తాం. వచ్చే ఏడాదికి వంశధార, వెలిగొండ ప్రాజెక్టులు పూర్తి పోలవరం ప్రాజెక్టు పనుల్ని 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. దీనికి - మిగతా3లో

# దేశానికి రక్షణగా.. 'మిషన్ సుదర్శన్ చక్ర'

**న్యూఢిల్లీ**

రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం.



**ప్రధాని ప్రసంగంలోకి కీలక అంశాలు..**

"దేశంలో హైపవర్డ్ డెమోగ్రఫీ మిషన్‌ను అమలుచేయనున్నాం. దేశంలో అవకాశాలు చొరబాటుదారులు లాక్కోకుండా చూడటమే దీని లక్ష్యం. ముఖ్యంగా ఆదివాసీల భూములను చొరబాటుదారులు లక్ష్యంగా చేసుకొంటున్నారు. ఇకపై వారి ఆటలు సాగనీయం"

"రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 ఏళ్లుగా దేశానికి సేవ చేస్తోంది. వారి అంకితభావానికి నా సెల్యూట్"

"తూర్పు భారత్‌లో ప్రదేశాలను దేశంలోని మిగిలిన భాగాలతో సమానంగా అభివృద్ధి చేస్తాం"

"మన రైతులకు వ్యతిరేకంగా ఉండే ఎలాంటి విధానాలకైనా నేను ఓ గోడలా అడ్డం పడతాను"

"ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద ప్రైవేటు రంగంలో మొదటి ఉద్యోగం తెచ్చుకొన్నవారికి రూ.15,000 అందజేస్తాం"

"మన వ్యాపారులు దేశీయ ఉత్పత్తులను బోర్డులపై రాసి ప్రదర్శించాలని కోరుకుంటున్నాను"

"సముద్రంలో సహజవనరులు, గ్యాస్, చమురు అన్వేషణకు వీలుగా నేషనల్ డీప్ వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ ప్రారంభించనున్నాం"

"శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర దేశానికి గర్వకారణం. గగన్‌యాన్ మిషన్ కోసం భారత్ వేగంగా సిద్ధం అవుతోంది. భవిష్యత్తులో సొంతంగా స్పేస్ స్టేషన్ కూడా ఏర్పాటుచేసేందుకు ప్లాన్ చేస్తోంది"

**ప్రపంచ మార్కెట్‌ను పాలించాలి..**

**టారిఫ్‌ల వేళ మోదీ కీలక వ్యాఖ్యలు**

దేశవ్యాప్తంగా ప్రజలు 79వ స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్నారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై జాతీయజెండాను ఆవిష్కరించారు. అమెరికా సుంకాల బెదిరింపుల నేపథ్యంలో పౌరులను ఉద్దేశిస్తూ మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. నాణ్యమైన ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌లో మన సామర్థ్యం నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 'చరిత్రను లిఖించాల్సిన సమయం ఇది. మనం ప్రపంచ మార్కెట్‌ను పాలించాలి. ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకోవాలి. నాణ్యమైన ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌లో మన సామర్థ్యం నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. తక్కువ ధర, అధిక నాణ్యత అని లక్ష్యంగా పెట్టుకోవాలి. ఆర్థిక స్వార్థం పెరుగుతోంది. మన లక్ష్యాలను చేరుకోవడానికి ముందుకుసాగాల్సిన సమయం ఇది' అని మోదీ పేర్కొన్నారు. మన శక్తిని ఇతరులను తక్కువ చేసి మాట్లాడటంలో వృథా చేయకూడదని సూచించారు. మనల్ని మనం బలోపేతం చేసుకోవడంపై దృష్టిసారించాలన్నారు. దేశంలోని వ్యాపారులు, దుకాణదారులు స్వదేశీ ఉత్పత్తుల అమ్మకాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రపంచం మన పురోగతిని గమనిస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలతో మార్పులు అవసరమైతే తెలియజేయాలని పిలుపునిచ్చారు. రైతు వ్యతిరేక విధానాలను సహించేది లేదన్నారు. రైతులు మన ఆర్థిక వ్యవస్థకు ఎంతో తోడ్పడతారన్న మోదీ.. అన్ని సందర్భాల్లో వారికి అండగా నిలబడతానని హామీ ఇచ్చారు.

**అణు ఇంధనంలో ప్రైవేటు పెట్టుబడులు**

ఇంధనం విషయంలోనూ దేశాన్ని స్వయంసమృద్ధి వైపు నడిపించాల్సి ఉందని మోదీ పేర్కొన్నారు. సోలార్, గ్రీన్ హైడ్రోజన్ వైపు దేశం నడవాల్సి ఉందన్నారు. అణుఇంధనం వైపు కూడా దేశం వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. అణు విద్యుత్‌లో ప్రైవేటు పెట్టుబడులను కూడా ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. డీజిల్, పెట్రోల్ దిగుమతులపై రూ.లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, కొత్త ఇంధనాల అభివృద్ధితో పెట్రోలియం దిగుమతులు తగ్గించాలనేది లక్ష్యమన్నారు. దిగుమతులు తగ్గితే స్వయంసమృద్ధి సాధ్యమని, నేడు ప్రపంచమంతా కీలక ఖనిజాల చుట్టే తిరుగుతోందన్నారు.

**స్వాతంత్ర్య ప్రసంగాల్లో.. మోదీ మరో రికార్డు**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు. అత్యధిక సమయం స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం చేసిన ప్రధానిగా మోదీ ఘనత సాధించారు. ఈ రోజు జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం.. 103 నిమిషాల పాటు ఏకధాటిగా ప్రసంగించారు. గతేడాది ఇదే రోజున 98 నిమిషాల పాటు మాట్లాడారు.

**దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త పథకం: ప్రధాని మోదీ**

దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని.. ప్రైవేటు కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు చెప్పారు.

**ఒకప్పుడు తిండిగింజల కోసం..**

"అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదు" అని పీఎం స్పష్టం చేశారు.

**త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు**

"స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50-60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయి" అని మోదీ వివరించారు.

**జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు**

"అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయి. సామాన్యులకు కొత్త జీఎస్టీ సంస్కరణలు దీపావళి కానుకగా ఇస్తాం. సామాన్యులపై భారాన్ని తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం" అని మోదీ పేర్కొన్నారు.

**సింధూ జలాలపై చర్చల ప్రసక్తే లేదు.. ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ**

ఎన్నో త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండుగ అన్న ఆయన.. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగిరే సమయమన్నారు. ఎర్రకోటపై వరుసగా 12వ సారి జాతీయజెండా ఎగురవేసిన అనంతరం జాతినుద్దేశించి ప్రసంగించిన మోదీ.. సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం ఇది అని అన్నారు.

ఆపరేషన్ సిందూర్‌తో సమాధానం..

"ఉగ్రవాదం మానవాళి మనుగడకే ముప్పు. పహల్గాంలో మతం పేరుతో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం. యావత్ దేశం ఆగ్రహంతో రగిలిపోయింది. దానికి సమాధానంగానే ఆపరేషన్ సిందూర్ చేపట్టి శత్రువును ఊహించని రీతిలో దెబ్బకొట్టాం. శత్రుమూకలను ఎప్పుడు ఎలా మట్టుబెట్టాలో సైన్యం నిర్ణయిస్తుంది. లక్ష్యం, సమయం ఎంచుకునే స్వేచ్ఛ త్రివిధ దళాలకే ఇచ్చాం. అణుబాంబు బెదిరింపులకు భారత్ భయపడదనే విషయాన్ని తేల్చి చెప్పాం. నీరు, రక్తం కలిసి ప్రవహించవని మళ్లీ చెబుతున్నా. సింధూ జలాల ఒప్పందంపై మరో మాట లేదు. వాటిని భారత భూభాగానికి మళ్లించాలన్న ఆలోచనలో మార్పు లేదు. నీటి కొరత ఉన్న ప్రాంతాలకు వాటిని తరలిస్తాం. వాటిపై సంపూర్ణాధికారం భారత్‌ది, భారత రైతులది మాత్రమే. ఆ ఒప్పందం పునరుద్ధరణ ఇక ఎప్పటికీ జరగదు. దీనిపై ఎప్పటికీ చర్చల ప్రసక్తే లేదు" అని ఎర్రకోట వేదికగా పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ స్పష్టంచేశారు.

# హైకోర్టు కంటే సుప్రీంకోర్టు ఎక్కువ కాదు, తక్కువ కాదు

మన రాజ్యాంగం ప్రకారం, హైకోర్టు కంటే సుప్రీంకోర్టు ఉన్నతమైనది కాదు, అలా అని తక్కువ కూడా కాదని సీజేఐ బీఆర్? గవాయ్? పేర్కొన్నారు. కనుక ఒక న్యాయమూర్తి పదవికి, నిర్దిష్ట వ్యక్తి పేరు సిఫార్సు చేయమని హైకోర్టు కొలీజియంను, సుప్రీంకోర్టు కొలీజియం ఆదేశించలేదని ఆయన స్పష్టం చేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సీబీఏ) నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ గవాయ్ పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎస్‌సీబీఏ అధ్యక్షుడు వికాస్ సింగ్ ఒక కీలక ప్రతిపాదన చేశారు. సుప్రీంకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులను, హైకోర్టు న్యాయమూర్తుల పదవి కోసం పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. నిజానికి సదరు న్యాయవాదులు హైకోర్టుల్లో ప్రాక్టీస్ చేయకపోయినప్పటికీ, వారిని న్యాయమూర్తుల పదవికి పరిగణించాలని కోరారు.

**అలా సిఫార్స్ చేయలేం!**

దీనిపై స్పందించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్? గవాయ్?, "ఫలానా వ్యక్తి పేరును న్యాయమూర్తి పదవికి సిఫార్స్ చేయమని హైకోర్టు కొలీజియంను సుప్రీంకోర్టు కొలీజియం ఆదేశించలేదు. ఎందుకంటే, రాజ్యాంగం ప్రకారం, సుప్రీంకోర్టు- హైకోర్టు కంటే ఉన్నతమైన న్యాయస్థానం కాదు. అలా అని తక్కువ కూడా కాదు. అందువల్ల న్యాయమూర్తుల నియామకంపై హైకోర్టు కొలీజియమే మొదటగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. వారు సిఫార్సు చేసిన పేర్లనే మేము పరిగణిస్తాం. అందులో సరైన అర్హత కలిగిన వారి పేర్లను సూచించమని చెబుతాం. వారు అన్నీ పరిశీలించి న్యాయమూర్తి పదవికి అర్హులైన వారి పేర్లను సుప్రీంకోర్టుకు పంపుతారు. మాజీ ప్రధాన న్యాయమూర్తి సంజీవ్? ఖన్నా , తన హయాంలో సుప్రీంకోర్టు కొలీజియం అభ్యర్థులతో నేరుగా సంభాషించే పద్ధతిని ప్రారంభించారు. అది నిజంగా చాలా మంచి ఫలితాలను ఇచ్చింది. 10-15 నిమిషాలు లేదా అరగంట పాటు అభ్యర్థులతో సంభాషించిన తరువాత, వారిలో న్యాయమూర్తి పదవికి ఎవరు అర్హులో తెలుసుకోవడానికి, వారు సమాజానికి ఎంత మేరకు తోడ్పడతారో అంచనా వేయడానికి వీలవుతుంది" అని స్పష్టం చేశారు.



స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం

ఈ సందర్భంగా 1855 నాటి ఝూర?ండ్?లోని సంతాల్? (హుల్?) తిరుగుబాటు నుంచి మహారాష్ట్రలోని జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే వరకు స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాన్ని సీజేఐ గుర్తు చేసుకున్నారు. మహాత్మాగాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్, బీఆర్ అంబేద్కర్?, మౌలానా అబుల్ కలాం ఆజాద్? మాటలను ఉటంకించారు. స్వతంత్ర పోరాటంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. మన ప్రజాస్వామ్య సమాజానికి పునాదిగా ఉండే స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం ఆదర్శాలను ప్రోత్సహించడం, రక్షించడం న్యాయవాదులు, న్యాయమూర్తుల బాధ్యత అని సీజేఐ బీర్? గవాయ్ అన్నారు.

## కిశ్త్‌వాడ్‌లో 60కు చేరిన మృతులు

**దిల్లీ, కిశ్త్‌వాడ్:**

జమ్మూకశ్మీర్‌లోని కిశ్త్‌వాడ్ జిల్లాలో ఆకస్మిక వరదల కారణంగా మృతిచెందినవారి సంఖ్య శుక్రవారం 60కు చేరింది. వందమందికి పైగా తీవ్రంగా గాయపడినట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. ఇప్పటికీ 69 మంది ఆచూకీ తెలియకపోవడంతో వారి కోసం రెండోరోజూ యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు కొనసాగాయి. పోలీసులు, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు దాదాపు 300 మంది సైనికులు సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నారు. చశోతీ గ్రామ పరిస్థితిపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాలతో ప్రధాని మోదీ ఫోనులో మాట్లాడి ఆరా తీశారు. బాధితులను అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ల సహాయక చర్యలను నిలిపివేశారు. శిథిలాల నుంచి వెలికితీసిన మృతదేహాలను గుర్తించేందుకు బాధిత కుటుంబాలకు వాట్సప్ ద్వారా ఫొటోలు పంపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటిదాకా 30 మందిని గుర్తించారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. చండీగఢ్ నుంచి ప్రత్యేక వైద్యబృందం ఇక్కడికి చేరుకోనుంది. మచైల్ మాత ఆలయాన్ని దర్శించేందుకు వచ్చిన వందలాది మంది భక్తులు చశోతీ గ్రామానికి ముందున్న హమోరీ, మచైల్ గ్రామాల్లో చిక్కుకుపోయారు. చుట్టుపక్కల గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందని, మొబైల్ ఫోన్లు పనిచేయనందున యాత్రికులను సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నామని అధికారులు చెప్పారు. ఉగ్రరూపం దాల్చిన చీనాబ్ నదిలో కనీసం 10 మంది మృతదేహాలు తేలియాడటం తాము చూసినట్లు కొందరు గ్రామస్థులు తెలిపారు. నదీతీరంలో 8 మృతదేహాలను స్థానికులంతా కలిసి సామూహికంగా ఖననం చేశారు. "కిశ్త్‌వాడ్ ఆకస్మిక వరదల్లో 500 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకొన్నట్లు భావిస్తున్నా. కొందరు అధికారులు వెయ్యి కూడా దాటొచ్చని చెబుతున్నారు. ఇది తీవ్ర విషాదకరమైన క్షణం" అని జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు.

## నాగాలాండ్ గవర్నర్ గణేశన్ కన్నుమూత

**చెన్నై**

నాగాలాండ్ గవర్నర, బీజేపీ మాజీ ఎంపీ ఎల్ గణేశన్(80) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన.. శు క్రవారం సాయంత్రం చెన్నై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆగస్టు 8వ తేదీన తలకు తగిలిన గాయంతో ఆస్పత్రిలో చేరిన ఆయన.. కన్నుమూశారు. అప్పట్నుంచి స్పృహకోల్పోయిన గణేషన్.. తిరిగి కోలుకోలేదు. ఆయన అంత్యక్రియలు టీ నగర్‌లోని ఆయన ఇంటి వద్ద నిర్వహించనున్నారు. గణేశన్ భౌతికాయాన్ని రాజకీయ నాయకులు, బంధువులు సందర్శనార్థం రేపు(శనివారం, ఆగస్టు 16వ తేదీ) ఆయన ఇంటివద్ద ఉంచనున్నారు. 1945, ఫిబ్రవరి 16వ తేదీన తంజావూర్‌లో ఆయన జన్మించారు. ఆయన యువకుడిగా ఉండగానే ఆర్‌ఎస్ఎస్ సిద్ధాంతాలకు ఆకర్షితుడైన లా గణేషన్.. తండ్రి, అన్నల బాటలోనే నడిచారు. అలా 1970లో ఫుల్‌టైమ్ ఆర్‌ఎస్ఎస్ ప్రచారక్‌గా ఎంపికయ్యారు.

1991లో బీజేపీలో చేరిన ఆయన.. తమిళనాడు రాష్ట్ర యూనిట్‌కు ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించబడ్డారు. తమిళనాడులో బీజేపీ ఎదుగుదలలో ఆయన కీలక పాత్ర వహించారు. ఆపై 10 ఏళ్ల తర్వాత గణేశన్ బీజేపీ జాతీయ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టారు. బీజేపీకి జాతీయ స్థాయిలో వైస్ ప్రెసిడెంట్‌గా కూడా ఆయన సేవలందించారు.

2016లో మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ సభ్యునిగా ఎంపికయ్యారు. 2021, ఆగస్టు 27వ తేదీన మణిపూర్ గవర్నర్‌గా బాధ్యతలు తీసుకున్న లా గణేశన్... 2023, ఫిబ్రవరి 19వ తేదీ వరకూ పని చేశారు. అదే సమయంలో జూలై 2022 నుంచి నవంబర్ వరకూ పశ్చిమబెంగాల్ రాష్ట్ర గవర్నర్‌గా అదనపు బాధ్యతలు తీసుకున్నారు. 2023 ఫిబ్రవరి నుంచి నాగాలాండ్ గవర్నర్‌గా సేవలందిస్తున్నారు. ఈ క్రమంలోనే గాయంతో ఆస్పత్రి పాలైన ఆయన... 2025, ఆగస్టు 15వ తేదీన మృతిచెందారు.

# ఉత్తమ సేవలకు పురస్కారం









**వాకాడు స్వర్ణసాగరం**

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు, అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో వాకాడు మండల డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ రఫీ, వాకాడు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, వీఆర్ఏ నల్లమాకుల ప్రసన్న కుమార్, విద్యుత్ శాఖ జూనియర్ లైన్మెన్ ( జేఎల్ఎం2) బట్ట సునీల్ కుమార్, వాకాడు మండల డిప్యూటీ సర్వేయర్ శకుంతలలు ఉన్నారు.



స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# స్త్రీశక్తితో మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం

-మొదటిపేజీ తరువాయి

విజయవాడ బస్టాండ్ వరకు మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి వచ్చి బస్టాండ్ ఆవరణలో స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు.

**రూపాయి కూడా చెల్లించే పనిలేదు**

'పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఎంత దూరం వెళ్లినా, జిల్లాలు మారినా, ఇబ్బంది లేకుండా ప్రయాణించేలా ఏర్పాటు చేశాం. 11,449 బస్సుల్లో, 8,458 బస్సులు స్త్రీశక్తి కోసం కేటాయించాం. బస్సులో జీరోఫేర్ టికెట్ ఇస్తారు. రూపాయి కూడా చెల్లించే పనిలేదు. అన్నగా మీకిస్తున్న కానుక ఇది. గతంలో ఆర్టీసీ బస్సుల్లో మీకు కొన్ని సీట్లు రిజర్వ్ చేశాను. ఇప్పుడు ఉచిత ప్రయాణం ఏర్పాటు చేశాను. అన్ని బస్సులు కండిషన్‌లో ఉంచి, అందుబాటులోకి తెచ్చాం. బస్సులు ఎక్కడున్నాయో సెల్‌ఫోన్‌లో రియల్‌టైమ్ ట్రాకింగ్ ద్వారా చూసుకోవచ్చు. భవిష్యత్‌లో విద్యుత్ బస్సులే కొనుగోలు చేస్తాం. మహిళలు దర్జాగా ప్రయాణించొచ్చు. వారికి ఇబ్బంది లేకుండా బస్సులు నడిపే బాధ్యత ఆర్టీసీ యాజమాన్యానిది. వాళ్లు ఫెయిలైతే నేను రోడ్డుమీదకు వస్తా. ఆ పరిస్థితి రానివ్వరనే అనుకుంటున్నా. ఆర్టీసీ ఆదాయం పెంచుకునేలా పార్సిల్ సర్వీసులు మరింత పెంచుతాం. భవనాలకు ఎక్కువ అద్దెలు వచ్చేలా చేస్తాం. గతంలో ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ పోస్టుల్లో మహిళలకు రిజర్వేషన్లు పెట్టాను. అప్పట్లో కండక్టర్లే వచ్చారు. త్వరలో డ్రైవర్లు వస్తారు. వాళ్లు విద్యుత్ బస్సులను సులువుగా నడపవచ్చు' అని సీఎం పేర్కొన్నారు. పథకం ఆరంభమైన కొత్తలో మహిళలు ఉత్సాహంగా ఉంటారని, ఆర్టీసీ సిబ్బంది ఓపిగ్గా వ్యవహరించాలని, మహిళలు కూడా డ్రైవర్, కండక్టర్లను గౌరవించాలని సూచించారు.

**నేనూ, పవన్ కల్యాణ్ బాధితులమే**

'ఆడ బిడ్డలను అవమానిస్తే.. ఇంట్లో వాళ్లు ఎలా బాధపడతారో చూశాను. నేనూ బాధితుడినే. పవన్ కల్యాణ్ కూడా ఈ బాధ అనుభవించారు. ఏ ఆడబిడ్డనైనా వ్యక్తిత్వహననం చేసి అవమానించినా, వారి జోలికి వచ్చినా.. వదిలిపెట్టే పరిస్థితి లేదు. తమాషా అనుకోవద్దు. ఇక్కడ ఎన్డీఏ ప్రభుత్వం ఉంది. ఎవడైనా తోక తిప్పితే కట్ అయిపోతుంది. మొన్నటి వరకు గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా ఉండేవి. ఈగల్ వ్యవస్థను పెట్టి.. గంజాయిని వీలైనంత వరకు నిర్మూలించాం. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ అమ్మితే వారికి అదే చివరిరోజు' అని చంద్రబాబు హెచ్చరించారు.

**ఆటో డ్రైవర్లకు న్యాయం చేస్తాం**

'స్త్రీశక్తి పథకం నేపథ్యంలో ఆటో డ్రైవర్ల విషయం కూడా ఆలోచిస్తున్నాం. క్యాబినెట్ సబ్‌కమిటీ వేశాం. వారికి న్యాయం చేస్తాం. అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఏ మంచి చేయాలన్నా యజ్ఞంలా రాత్రిపగలు కష్టపడి చేస్తున్నా. ఉచిత బస్సు పథకాన్ని ఫెయిల్ చేసేందుకు చాలామంది ప్రయత్నాలు చేస్తున్నారు. అన్ని వ్యవస్థలు ధ్వంసం అయిపోయాయి. అమరావతిని శ్మశానం అన్నారు. ఎడారిలా చేశారు. దానిని సుందర నగరంగా తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం అన్నివిధాలా సహకరిస్తోంది' అని చంద్రబాబు తెలిపారు.



విజయవాడ పీఎన్‌బీఎస్‌లో స్త్రీశక్తి పథకం ప్రారంభించిన అనంతరం బస్సులో వెళ్తున్న మహిళలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ

**ఆడబిడ్డల జోలికొస్తే తాటతీస్తా**

ప్రభుత్వం మంచి పనులు చేసినప్పుడు, దాన్ని ప్రచారం చేసే బాధ్యత ప్రజలే తీసుకోవాలి. మంచి భవిష్యత్‌కు నాంది పలకాలన్నా, మంచి పనులు కొనసాగాలన్నా మీదే బాధ్యత. సూపర్‌సిక్స్‌లో హామీలు ప్రకటించినప్పుడు ఇవన్నీ సాధ్యమా అని నాడు పవన్‌కల్యాణ్ అడిగారు. మనసుంటే తప్పకుండా సాధ్యమని చెప్పా. ఆడబిడ్డలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. వైకాపా హయాంలో ఐదేళ్ల పాటు ఎవరైనా ఎప్పుడైనా నవ్వారా? ఇంట్లో అయినా ఆనందంగా ఉన్నారా? రోడ్డుపైకి వస్తే, క్షేమంగా ఇంటికెళ్తామనే భరోసా ఉండేదా? ఈరోజు ఆ బిడ్డల జోలికి ఎవరైనా వస్తే తాటతీస్తా. ఆడబిడ్డల భద్రత విషయంలో లోకేశ్ చెప్పిన అంశాలను పరిశీలించి అవసరమైతే ప్రత్యేక చట్టాలు తెస్తాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వానిది ఆల్‌టైం రికార్డు

-మొదటిపేజీ తరువాయి

కేంద్రం రూ.12,157 కోట్ల నిధులిచ్చింది.
హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులను వంద రోజుల్లో పూర్తి చేసి రికార్డు సృష్టించాం. వచ్చే ఏడాది జూన్ నాటికి వంశధార, జులై కల్లా వెలిగొండ పనులు పూర్తి చేస్తాం.
17,600 రెవెన్యూ సదస్సులు నిర్వహించి.. వైకాపా ప్రభుత్వం సృష్టించిన భూ వివాదాలు పరిష్కరించాం. 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి చేస్తాం.
గ్రామీణ ప్రాంతాల్లో 4 వేల కి.మీ సీసీ రోడ్లు, 250 కి.మీ. బీటీ రోడ్లు నిర్మించాం. పైలట్ ప్రాజెక్ట్ కింద 500 'మ్యాజిక్ డ్రైన్స్' నిర్మాణం చేపడతాం.
నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ పొందిన 74,834 మందికి ఉద్యోగాలొచ్చాయి.
175 నియోజకవర్గాల్లోనూ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టాం.
త్వరలోనే యోగాధ్యయన పరిషత్ ఏర్పాటు చేస్తాం.
50 కి.మీ.కి ఒక పోర్టు, హార్బర్
అమరావతిలో 74 మౌలిక వసతుల ప్రాజెక్టులు, రహదారి నిర్మాణ పనులు చేస్తున్నాం. 2028కల్లా రాజధాని పనులు పూర్తవుతాయి.
త్వరలో 'లాజిస్టిక్స్ కార్పొరేషన్' తీసుకువస్తాం. ప్రతి 50 కి.మీ.కి ఒక పోర్టు, హార్బర్, కొత్తగా 6 ఎయిర్ పోర్టులు నిర్మిస్తున్నాం.
పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి రంగంలో 7.5 లక్షలు, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో ఆమోదం తెలిపిన 113 ప్రాజెక్టుల ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలొస్తాయి.
1.5 కోట్ల టన్నుల ఇసుక ఉచితంగా
1.5 కోట్ల టన్నుల ఇసుక ఉచితంగా అందించి, భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం.
విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించాం. రైల్వేజోన్ సాధించాం.
6 వేలకు పైగా ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు రూ.10 వేల చొప్పున అందిస్తున్నాం.
పీ4తో 10.38 లక్షల బంగారు కుటుంబాల్ని గుర్తించాం. వారికి మార్గదర్శులుగా సాయం చేసేందుకు 1.15 లక్షల మంది ముందుకొచ్చారు.
మనది 'డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ'. మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా నిలవనుంది.
విజయవాడ మున్సిపల్ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో నారా భువనేశ్వరి. చిత్రంలో అధికారులు కార్తికేయ మిశ్ర, రవిచంద్ర, ముకేశ్ కుమార్ మీనా, హిమాన్షు శుక్లా, రాజమౌళి, ప్రద్యుమ్న

**వరద భరించాలి.. కానీ ఆ నీటితో బాగుపడకూడదా?**

వైకాపా ప్రభుత్వ అరాచకంతో విసిగిపోయిన ప్రజలు కూటమికి చరిత్రాత్మక విజయం కట్టబెట్టారు. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసం నుంచి వికాసం వైపు పయనిస్తున్నాం. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాల్ని పోలవరం నుంచి బనకచర్ల మళ్లించనున్నాం. దీని వల్ల ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకూ నష్టం వాటిల్లదు. వరదలు వచ్చినప్పుడు ఎగువ రాష్ట్రాలు నీటిని విడుదల చేస్తే దిగువ రాష్ట్రంగా ఆ కష్టనష్టాలు భరిస్తున్నాం. వరద భరించాలి కానీ, ఆ నీటితో ప్రయోజనం పొందకూడదంటే ఎలా?

**సూపర్ సిక్స్.. సూపర్ హిట్**

ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్టయ్యాయి.
అన్నదాతా సుఖీభవ ద్వారా 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు అందించాం. 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటి వద్దే ఇస్తున్నాం.
ఒక్కో విద్యార్థికి రూ.15 వేల చొప్పున 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో 'తల్లికి వందనం' నిధులు జమ చేశాం.
దీపం-2 పథకం కింద 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చాం.
ఈ నెలాఖరుకు మెగా డీఎస్సీ నియామకాలు పూర్తి చేస్తాం.

# పాశర్లపూడిలో మళ్లీ గ్యాస్ ఉత్పత్తి.

కాకినాడ

ఓఎన్జీసీ అంటే భారీ యంత్రాలు, భారీ వాహనాలు, ఎత్తైన రిగ్‌లు.. భూమి నుంచి ఆయిల్ , గ్యాస్ తవ్వి తీస్తాయట.. అనేంతవరకు తెలుసు. కానీ కోనసీమ ప్రాంతంలో జరిగిన ఓ ఘటనతో నేటికి అక్కడి ప్రజలను భయకంపితులను చేస్తుంది. అంతవరకు అసలు పాశర్లపూడి అనే ఊరు ఎక్కడ ఉందో తెలియని వారికి సైతం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కనీవినీ ఎరుగని భయాన్ని కోనసీమ ప్రాంత ప్రజలు ప్రత్యక్షంగా చవి చూశారు. ఓఎన్జీసీ పేరు చెబితేనే నేటికి వణికిపోతారు. 80 దశకంలో పుట్టిన వారిని, పెద్దలను ఎవ్వరినైనా అడిగితే ఇట్టే కళ్లల్లో భయం కనిపిస్తుంది. నాడు పాశర్లపూడిలో జరిగిన దుర్ఘటన గురించి చెబుతారు. ఓఎన్జీసీ చాలా ఆపరేషన్లు నిర్వహించినప్పటికీ పాశర్లపూడి బ్లో అవుట్ మాత్రం ఓఎన్జీసీ చరిత్రలో అతిపెద్ద రెండో ప్రమాదంగా చెబుతారు.. అటువంటి సంచలనానికి కేంద్రంగా మారిన అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని పాశర్లపూడిలో ఇప్పుడు మళ్లీ ఓఎన్జీసీ కార్యకలాపాలు విస్తృతంగా నిర్వహిస్తుండగా గ్యాస్ నిక్షేపాల వెలికితీతలో సక్సెస్ అయినట్లు తెలుస్తోంది..కృష్ణా గోదావరి బేసిన్ పరిధిలో ఆన్‌షోర్ కార్యకలాపాలను ఓఎన్జీసీ మళ్లీ విస్తృతంగా నిర్వహిస్తోంది. గతంలో చేపట్టిన సిస్మిక్ సర్వేలో లభించిన సోర్స్ ఆధారంగా ఇందులో కొత్త ప్రాంతాల్లో చమురు, సహజవాయు నిక్షేపాల వెలికితీత కోసం రిగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. పాశర్లపూడి ఓఎన్జీసీ క్షేత్రం శ్రీరామపేట సమీపంలో డ్రిల్లింగ్ నిర్వహిస్తున్న బావిలో ఆశాజనకంగా సహజ వాయువుతో కూడిన చమురు నిక్షేపాలు లభ్యమయ్యాయి. దీంతో ఉత్పత్తి పరీక్షలకు పాసర్లపూడి సెక్టార్‌లో ఓఎన్జిసి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.. గత నెల 9న డ్రిల్లింగ్ 2,860 మీటర్లకు చేరుకున్న చివరి సమయంలో ఒక్కసారిగా గ్యాస్ పైకి రావడంతో అప్రమత్తమైన సాంకేతిక సిబ్బంది గ్యాస్‌ను అదుపు చేశారు. గ్యాస్ లీకేజీ అవ్వడంతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురై నిరసనలు వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, అమలాపురం ఆర్డీవో మాదవి, రెవెన్యూ అధికారులు సంబంధిత ఓఎన్జీసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి తాత్కాలికంగా నిలిపివేశారు. దీంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు..1995 జనవరి 8న సాయంత్రం సుమారు 6:50 గంటల సమయం.. అంతా ప్రశాంతంగా ఉన్న సమయంలో ఒక్కసారిగా భారీ శబ్ధంతో ఆకాశాన్ని తాకేలా అగ్ని జ్వాలలు సుమారు 100 మీటర్లు మేరకు పైకి ఎగదన్నాయి. చుట్టుపక్కల కొబ్బరి చెట్లన్నీ మాడి మసైపోయాయి. అక్కడున్నవారు ఏమయ్యారో తెలియదు. అసలు ఏం జరుగుతుందో, ఏం జరిగిందో తెలియదు. 50 కిలో మీటర్లు దూరం వరకు ఆకాశం ఎర్రగా మారింది. కాసేపటికి అధికారులు ద్వారా అసలు విషయం వెల్లడైంది. ఓఎన్జీసీ గ్యాస్ నిక్షేపాల వెలికితీత ప్రయత్నంలో ఉండగా ఒక్కసారిగా బ్లోఅవుట్ అయ్యిందని. బోడసకుర్రు గ్రామ పరిధిలో ఉండే ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ూఔఉఅ)కు చెందిన ఈ పాశర్లపూడి గ్యాస్ వెల్ నంబర్ 19లో ఈ ప్రమాదం సంభవించిందని తెలిసింది.పాసర్లపూడి బ్లో అవుట్ అనేది భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఒక ప్రధాన పారిశ్రామిక ప్రమాదంగా చెబుతుంటారు. నాటి తూర్పు గోదావరి జిల్లాలోని అమలాపురం సమీపంలోని పాసర్లపూడి గ్రామంలో చోటుచేసుకోగా సుమారు 62-65 రోజుల పాటు అగ్నకీలలు ఎగసిపడ్డాయి.బ్లో అవుట్ సంభవించిన తర్వాత మిగిలిన పైపులు గ్యాస్ బయటికి పంపేశాయి. డ్రిల్లింగ్ టవర్లు అగ్నిజ్వాలలకు మైనంలా కరిగిపోయాయి. చుట్టుపక్కల సామగ్రి నాశనమైంది. బ్లో అవుట్ వల్ల రోజుకు 1 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్ బయటికి వెలువడింది. మంటలు 10 కి.మీ.దూరం నుంచి కనిపించాయి. భారీ శబ్దం రెండు కిలోమీటర్ల దూరం వరకు వినిపించింది. ఉష్ణోగ్రత 50ళీఅకు మించి పెరిగింది. సమీప గ్రామాల నుంచి సుమారు 6000 కుటుంబాలను ఖాళీ చేయించి రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేశారు. చివరకు 65 రోజుల అనంతరం విదేశీ నిపుణుల సహకారంతో మంటలను అదుపు చేసి గ్యాస్ ను కంట్రోల్ చేసి క్యాప్ ఏర్పాటు చేయగలిగారు. అలాంటి ప్రాంతంలో ఇప్పుడు మళ్లీ గ్యాస్ తీసే ప్రయత్నాలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

## లోటు నుంచి అధిక వర్షపాతం

విశాఖపట్నం

నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన రెండు నెలల తర్వాత రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ ఏడాది 'నైరుతి' సాధారణం కంటే ముందుగానే వచ్చినా.. జూన్, జులైలలో చాలా జిల్లాల్లో లోటు వర్షపాతం నెలకొంది. వైఎస్సార్ కడప, అన్నమయ్య, పల్నాడు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, శ్రీసత్యసాయి, చిత్తూరు, గుంటూరు, బాపట్ల, తిరుపతి జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. బంగాళాఖాతంలో ఇటీవల ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మూడు రోజులుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వానలు ఆశాజనకంగా ఉన్నాయి. దీంతో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, ప్రకాశం, కృష్ణా జిల్లాలు.. లోటు వర్షపాతం నుంచి అధిక వర్షపాతం నమోదైన జాబితాలోకి చేరాయి. అత్యధికంగా గుంటూరులో జూన్ తర్వాత ఇప్పటివరకు సగటున 40.6 శాతం అధిక వర్షపాతం నమోదైంది.

**కోస్తా జిల్లాలకు భారీ వర్ష సూచన**

అల్పపీడనం ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. శనివారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో మంగళవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు. మచిలీపట్నం, కాకినాడ, గంగవరం, విశాఖపట్నం, కళింగపట్నం పోర్టులకు మూడో నంబరు హెచ్చరికలు కొనసాగిస్తున్నారు. శుక్రవారం విశాఖపట్నం, కర్నూలు, విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా సాయంత్రం 6 గంటల వరకు విశాఖ జిల్లా పెందుర్తిలో 8.6 సెం.మీ. వర్షం కురిసింది. మరోవైపు వాయవ్య బంగాళాఖాతంలో సోమవారం తర్వాత మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని కొన్ని మోడళ్లు సూచిస్తున్నాయి. ఈ నెలాఖరు వరకు రుతుపవనాలు చురుగ్గా కదులుతాయని అంచనా వేస్తున్నాయి. వీటి ప్రభావంతో ఈ నెలాఖరు వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వానలు పడతాయని అంచనా వేస్తున్నాయి.

## స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో పాలన కొనసాగిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

'స్త్రీశక్తి' ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నామన్న పవన్, గత పాలకుల సమయాన్ని డార్క్ సమయంగా చెప్పవచ్చని అన్నారు. పిఠాపురాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి, పెట్టుబడులు రావాలన్నా శాంతిభద్రతలు బలంగా ఉండాలని పవన్ తెలిపారు. ప్రతిపక్ష నాయకులు ఓడిపోతే ఓటు చోరీ అంటున్నారని ఉపముఖ్యమంత్రి పవన్ విమర్శించారు. గెలిచినప్పుడు ఒక న్యాయం, ఓడినప్పుడు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ పాలనలో ఎవరైనా గొంతెత్తితే దాడులు జరిగేవని మండిపడ్డారు. అవినీతికి అలవాటుపడిన వాళ్లు ఏమైనా చేస్తారన్న పవన్, వారంతా విదేశీ ద్రోహుల అజెండాలను మోస్తున్నారని ధ్వజమెత్తారు. కాకినాడ పోర్టుల నుంచి ఆయిల్, బియ్యం అక్రమ రవాణా జరగకుండా పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. బియ్యం, ఆయిల్ అని వదిలేస్తే తీరం నుంచి ఆయుధాలు, బాంబులు సరఫరా చేస్తారని, పోలీసుల అప్రమత్తంగా ఉండాలని పవన్ కల్యాణ్? హెచ్చరించారు. పోర్టు ప్రాంతం, తీరప్రాంతాల్లో గస్తీని బలంగా ఉంచుతామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలంతా స్వేచ్ఛగా ఉన్నారని ఉపముఖ్యమంత్రి పవన్ వెల్లడించారు. జెండా వందనం కార్యక్రమంలో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.
జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు: గుంటూరు జిల్లా మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలలో పార్టీ నేతలు, వీర మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాలతో ఈ రోజు మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామని హరి ప్రసాద్ చెప్పారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరించి, ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా దూసుకుపోతుందన్నారు. దేశం కోసం సర్వస్వం త్యజించి, ప్రాణ త్యాగాలు చేసిన జాతీయ నాయకుల ఆశయాలు, ఆలోచనలే ఆలంబనగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? జనసేన పార్టీని స్థాపించారని చెప్పారు.

## డిస్కమ్‌లలో 2,511 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

**విద్యుత్తు సంస్థల్లో మొత్తం ఖాళీలు 7,142**
**2018 తర్వాత భర్తీకి నోచుకోని వైనం**
**అవసరమైన మేర ఖాళీల భర్తీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం**



స్వర్ణసాగరం **అమరావతి,**

రాష్ట్ర విద్యుత్తు పంపిణీ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఏటా భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం 2,511 పోస్టులు భర్తీ చేసేందుకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇందులో 1,711 జూనియర్ లైన్‌మన్, 800 ఏఈఈ పోస్టులు ఉన్నాయి. కాగా ఏపీఎస్పీడీసీఎల్‌లో 2,850, ఏపీసీపీడీసీఎల్‌లో 1,708, ఏపీఈపీడీసీఎల్‌లో 2,584.. మొత్తంగా 7,142 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏపీ జెన్కో, ట్రాన్స్‌కోల్లోనూ మరికొన్ని ఉన్నాయి. చివరిసారిగా 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం విద్యుత్తు పంపిణీ సంస్థల్లో ఖాళీలను భర్తీ చేసింది. ఆ తర్వాత భర్తీకి నోచుకోలేదు. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానంటూ జగన్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువత మోసపోయారు. 2019-24 మధ్య రాష్ట్ర విద్యుత్తు పంపిణీ సంస్థలు భారీగా నష్టాల్లో కూరుకుపోయాయి. కూటమి ప్రభుత్వానికి ఈ పరిస్థితి భారంగా మారింది. 7,142 పోస్టులను భర్తీ చేయడం కత్తిమీద సాముగా మారింది. అయితే మానవ వనరులు లేకుండా ఇంధన రంగాన్ని నడపడం కష్టమని మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ విజయానంద్ బుధ, గురువారాల్లో ఇంధన శాఖపై చంద్రబాబు నిర్వహించిన సమీక్షలో వెల్లడించారు. పోస్టులన్నింటినీ ఒకే దఫాలో కాకున్నా ఏటా క్రమం తప్పకుండా భర్తీ చేయడం వల్ల ఇంధన పంపిణీ సంస్థలపై ఆర్థిక భారం పడబోదని వివరించారు. అలాగే ఉన్న కొద్దిపాటి ఉద్యోగులపై అదనపు భారం పడదని కూడా వివరించారు. మంత్రి గొట్టిపాటి, సీఎస్ విజయానంద్ అభిప్రాయంతో సీఎం చంద్రబాబు ఏకీభవించారు. ముందస్తుగా ఏఈఈ, జేఎల్ఎం పోస్టులను అవసరమైన మేరకు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో ఈపీడీసీఎల్, సీపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ పరిధిలో ఏఈఈ, జేఎల్ఎం పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్ లభించింది.

స్వర్ణసాగరం



# క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు





సహకార సంఘం అధ్యక్షులు డాక్టర్ దారా అంకయ్య

స్వర్ణ సాగరం, ఓజిలి ఆగస్టు 15:

విద్యార్థులు చిన్నతనం నుంచి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని కురుగొండ సహకార సంఘం అధ్యక్షులు డాక్టర్ ద్వారా అంకయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని కురుగొండ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గ్రామ సచివాలయం లో సర్పంచి శ్రీలక్ష్మితో కలసి జాతీయ జెండాను ఎగరవేశారు. అలాగే కురుగొండ సహకార సంఘంలో జాతీయ జెండాను అధ్యక్షులు ధారా అంకయ్య ఎగరవేసి జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం ఎస్సీ కాలనీ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. స్వాతంత్ర ఉద్యమ చరిత్ర పట్ల విద్యార్థులు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవం కాంక్షను యువత, విద్యార్థులు, చిన్నారుల్లో రగిలించేలా ఘనంగా నిర్వహిం చారని ఉపాధ్యాయులను అభినందిం చారు.త్యాగ మూర్తుల ను స్మరించుకోవడం అందరి కర్తవ్యమని, దేశంలో అమ లవుతున్న ప్రజాస్వామ్య వ్యవస్థ రాజ్యంగం మనకు కల్పించిన హక్కు అన్నారు. ఎందరో త్యాగధనుల కృషి ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. దానిని ఐక్యంగా అందరూ కాపాడుకోవాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. అలాగే గత ఏడాది పదవ తరగతి పరీక్షలు ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న తార అంకయ్య, దాతలు గెడి కృష్ణారెడ్డి, కృష్ణవేణిమ్మ దంపతులు, పుచ్చలపల్లి బుజ్జమ్మ, ఎర్రమాక ముఖేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దాతలను ప్రధా నోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు కలిసి ఘనం గా శాలువాలు పోలమాలతో సత్కరించారు. పాఠశాల అభి వృద్ధికి ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందించాలని ఉపాధ్యాయులు దాతల ను కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ కరిముల్లా, నాయకులు రాధాకృష్ణారెడ్డి, వెల్వెందోటి నారాయణరెడ్డి, చొప్పల వెంకటసుబ్బయ్య, కన్నా సుబ్రహ్మణ్యం, మణి, పెంచలయ్య, కందుకూరి మస్తానయ్య, కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శి కావ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, డిజిటల్ అసిస్టెంట్ రమణయ్య, సహకార సంఘం కార్యదర్శి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన ప్రభుత్వ అధికారులు

స్వర్ణసాగరం తవణంపల్లి ఆగస్టు-15

తవణంపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుధాకర్ మరియు కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, "దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను మనం ఎప్పటికీ మరవకూడదు. ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని" అన్నారు. అధికారులంతా జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటారు. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హరిప్రసాద్, జెడ్పిటిసి భారతి మధు కుమార్, ఎంపీపీ పట్నం ప్రతాపరెడ్డి, వైస్ ఎంపీపీ అనసూయమ్మ ఆధ్వర్యంలో పతకావిష్కరణ జరిపి మిఠాయిలు పంచడం జరిగింది. అలాగే మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు మరియు సిబ్బంది కలసి పతకావిష్కరణ చేసి అందరికి తీపి పదార్థాలు పంచిపెట్టారు. పోలీస్ స్టేషన్ కార్యాలయంలో పోలీస్ ఇన్స్పెక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ




వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పై అధికారులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు వారి సేవలను గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తోటపల్లి గూడూరులో స్వాతంత్ర వేడుకలు



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 15





మండలంలోని రెవెన్యూ మండల పరిషత్ పోలీసు విద్య వైద్య ఆరోగ్య శాఖలు జిల్లా పరిషత్ మండల పరిషత్ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలు బాలికల గురుకుల కళాశాల ఆయుర్వేద వైద్యశాల ఇతర కార్యాలయాలలో ప్రజా ప్రతినిధులు జెండా వందనం స్వీకరించారు వరిగొండ సచివాలయంలో స్థానిక టిడిపి నేత విజయ డైరీ డైరెక్టర్ కోడూరు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ ఈగ సుబ్బరత్నమ్మ జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జలదంకి హరి కృష్ణారెడ్డి, కర్నూరం శ్రీనివాసుల రెడ్డి దీక్షితుల అమరేంద్ర సచివాలయ సిబ్బంది గ్రామస్తులు స్థానిక నేతలు పాల్గొన్నారు. తోటపల్లి గూడూరు సచివాలయంలో టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నెంజితేంద్ర ఆధ్వర్యంలో జాతీయ పతాకం ఆవిష్కరించారు.పాపిరెడ్డిపాలెం గ్రామంలో స్థానిక సర్పంచ్ కదురు వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరేశారు.వరిగొండప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు వైద్యశాల సిబ్బందికి క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందించి సత్కరించారు

## సౌత్ ఆములూరు మోడల్ ప్రాథమిక పాఠశాలలో సంబరాలు

### స్థానికులను ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఆగస్టు 15

మండలంలోని సౌత్ ఆములూరు మండల పరిషత్ మోడల్ పాఠశాలలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మహాత్మా గాంధీ నేతాజీ భగత్ సింగ్ భగత్ సింగ్ మరికొందరి త్యాగధనుల రూపాలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. ప్రతి సంవత్సరం కోరిన వెంటనే విద్యార్థులకు అవసరమైన ఐడి కార్డ్స్ విద్యాసామాగ్రి అందిస్తున్న దాత సహాయ లేబర్ కమిషనర్ నేతలు ధన్యవాదాలు తెలిపారు గిరిజన పిల్లలకుప్రభుత్వం ద్వారా ఇచ్చిన యూనిఫామ్ కుట్టించి ఇచ్చిన చావా రమేష్ నాయుడు గుడ్లూరు శ్రీధర్ నాయుడు మద్దిన రవీంద్రనాయుడు రాపర్వ సుధాకర్ అభినందనలు తెలిపారు . పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వరప్రసాదరావు సహ ఉపాధ్యాయులు షేక్ అహ్మద్ భాష అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చెరుకూరు సరళ ఉపసర్పంచ్ చావా సుధారాణి మండల ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాసులు నాయుడు నెల్లూరు కార్మిక శాఖ సహాయ కమిషనర్ షేక్ గౌస్ గ్రామ నేతలు చావాకోట నాయుడు రమేష్ నాయుడు సుధాకర్ ఎం





మధుమోహన్ పాఠశాల చైర్మన్ ఆర్ సువార్త వైస్ చైర్మన్ పంచాయతీ కార్యదర్శి సిహెచ్ విజయదుర్గ ఉపాధ్యాయులు కే వసంతలక్ష్మి కె హెప్సి విద్యుల్లతకే సునీత గ్రామస్తులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం



స్వర్ణ సాగరం ఓజిలి ఆగస్టు 15:

ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛ-స్వాతంత్ర్యం అనుభవిస్తున్నామని ఓజిలి ఎంపీడీవో విజయలక్ష్మి, వైస్ ఎంపీపీలు లెక్కల ప్రసాద్ నాయుడు, తిరుమలశెట్టి మీనాక్షి లు అన్నారు. మండల పరిషత్ కార్యాలయావరణంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయలక్ష్మితో కలిసి వైస్ ఎంపీపీలు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీలు ప్రసాద్ నాయుడు, మీనాక్షి లు మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. స్వాతంత్ర వేడుకలను నిరాడంబరంగా జరుపుకుంటున్నామని చెప్పారు. త్యాగమూర్తులను స్మరించుకోవడం అందరి కర్తవ్యమని, దేశంలో అమలవుతున్న ప్రజాస్వామ్య వ్యవస్థ రాజ్యంగం మనకు కల్పించిన హక్కు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు శైలజ, చంద్రశేఖర్, కార్యాలయ సూపర్డెంట్ అమృత, సిబ్బంది నాగేశ్వరరావు, ఎన్ఆర్ఈజీపి సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెరిగ ఆనందరావు కు నేదురుమల్లి ఘన నివాళ్ల

# మెరిగ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి





మెరిగా ఆనందరావు భౌతికాయన్ని సందర్శించిన పలువురు ప్రముఖులు

స్వర్ణసాగరం-వెంకటగిరి

రాపూరు: ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ తండ్రి మెరిగ ఆనందరావు అస్తమయం చెందడంతో విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామకుమార్ రెడ్డి , బొలిగర్ల మస్తాన్ యాదవ్ వైఎస్సార్ సీపీ సీనియర్ నేత పాపకన్ను మధుసూదన్ రెడ్డి రాపూరు పట్టణం లక్ష్మీపురంలో ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ నివాసంలో ఆయన తండ్రి మెరిగ ఆనందరావు భౌతికాయన్ని సందర్శించి నివాళులర్పించారు.. అనంతరం మెరిగ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు..ఆనందరావు మృతి బాధాకరమన్నారు..నివాళులర్పించిన వారిలో సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య,ఎల్లసిరి గోపాల్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు దందోలు లక్ష్మీ నారాయణరెడ్డి, బొడ్డు మధుసూదన్ రెడ్డి,నెల్లూరు రవీంద్రా రెడ్డి,పెద్ద ఎత్తున గూడూరు,వెంకటగిరి, నియోజకవర్గ ప్రజలు ఉన్నారు..

# త్రివర్ణాన్ని ఆవిష్కరించిన డీఎస్పీ శ్రీనివాసరావు



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 15

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. పట్టణంలోని డీఎస్పీ కార్యాలయం నందు ముందుగా డీఎస్పీ శ్రీనివాసరావు తమ సిబ్బందితో కలిసి జాతిపిత మహాత్మాగాంధీ పటానికి పూల మాల వేసి కొబ్బరి కాయ కొట్టి పూజ నిర్వహించారు. రేయిన్ బో స్కూల్ విద్యార్థినులు జాతీయ గీతాలపనతో డీఎస్పీ జాతీయ జెండాను ఎగురవేసి పిల్లలకీ, పోలీస్ సిబ్బందికి మిఠాయిలు పంచి పెట్టారు. డీఎస్పీ శ్రీనివాసరావు విద్యార్థినులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన సీఐ ఎస్ జయచంద్ర



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 15

పట్టణ పోలీస్ స్టేషన్లో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఐ ఎస్ జయచంద్ర జాతీయ జెండాను సంప్రదాయ బద్ధంగా ఆవిష్కరించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ ఎస్ జయచంద్ర, ఎస్ఐ నాగరాజుతో కలిసి జాతిపిత మహాత్మాగాంధీ పటానికి పూల మాల వేసి కొబ్బరి కాయ కొట్టి పూజ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ సమీపానున్న రేయిన్ బో స్కూల్ విద్యార్థినులు జాతీయ గీతాలపనతో విచ్చేసి జాతీయ గీతాన్ని లయబద్ధంగా ఆలపించారు. సీఐ జయచంద్ర, ఎస్సై నాగరాజు పోలీస్ సిబ్బందితో కలిసి జాతీయ జెండాకు వందనం సమర్పించారు. సీఐ జయచంద్ర విద్యార్థినులకు, పోలీస్ సిబ్బందికి మిఠాయిలు పంచి పెట్టారు. విద్యార్థినులను ఉద్దేశించి స్వాతంత్ర వీరుల త్యాగ ఫలితమే నేటి నేటి స్వేచ్ఛా జీవనం అని తెలిపారు. విద్యార్థినులు సీఐ కి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

## చక్కగా చదవండి- అభివృద్ధికి రండి

### మండపం సర్పంచ్ సుబ్బారావు




తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఆగస్టు 15

విద్యార్థులు చక్కగా చదివి అభివృద్ధిలోకి రావాలని మండపం సర్పంచ్ కే సుబ్బారావు ఆగస్టు 15 పురస్కరించుకొని ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు. ఈ పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల సహాయపడుతున్న సర్పంచ్ ను ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు ఈ కార్యక్రమంలో హెచ్ ఎం గురవయ్య జితేంద్ర కుమార్, చైర్ పర్సన్ తిరకాల దివ్య వార్డు సభ్యులు ము త్యాలయ్య విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. మండల కేంద్రం ఆయుష్ వైద్యశాలలో డాక్టర్ బి మంజుల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకలలో సిబ్బంది బి శ్రీహరి ఏఎన్ఎం డి రీటా యోగ శిక్షకురాలు వి మాధురి స్థానికులు పాల్గొన్నారు

## నరసాపురం పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



ఇందుకూరుపేటస్వర్ణ సాగరం ఆగస్టు 15

మండలం లోని నరసాపురం యం వి ఆర్ ఆర్ ఉన్నత పాఠశాలలో 79వ స్వతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల క్రీడామైదానం మొత్తం జాతీయ పతాకాలతో అందంగా ముస్తాబు మరియు స్వాతంత్ర దినోత్సవం బ్యానర్ ను ప్లాస్టిక్ రహిత అనే నినాదం తో గుడ్డపై రాయించి బ్యానర్ ను కట్టి పాఠశాలను అందముగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ముజీర్ తన సొంత నిధులతో తయారు చేయడం తో పాఠశాల కు స్వాతంత్ర దినోత్సవ శోభ ఉట్టి పడింది. ఈ వేడుకకు పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులుముఖ్య అతిథులు గా వచ్చి జాతీయ పతాకాన్ని ఎగుర వేసారు. అనంతరం పాఠశాల విద్యార్థులచే నృత్యాలు, ఆటల పోటీలలో గెలిచినా విద్యార్థులకు బహుమతులు, డ్రగ్స్ పై నిర్వహించిన పోటీలలో గెలిచినా విద్యార్థుల కు బహుమతులు, చివరిగా విద్యార్థుల కు స్వీట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నాగేశ్వరావు , కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ముజీర్ పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ గోపీనాథ్‌కు ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకుల ఘన నివాళి



చిత్తూరు, స్వర్ణసాగరం, ఆగస్టు 15

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ) సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్, ఇండియన్స్ డే మాసపత్రిక ఎడిటర్ టి గోపినాథ్ మృతికి ఏపీడబ్ల్యూజేఎఫ్ చిత్తూరు జిల్లా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనారోగ్యంతో శుక్రవారం ఉదయం గోపీనాథ్ మృతి చెందారు. ఈ క్రమంలో ఎపిడబ్ల్యుజెఫ్ చిత్తూరు నియోజకవర్గ అధ్యక్షులు కేశవులు, నియోజకవర్గ కార్యదర్శి బాలసుబ్రమణ్యం, నియోజకవర్గం కోశాధికారి నాగరాజు, జిల్లా కోశాధికారి కృపానందరెడ్డి, ప్రచార కార్యదర్శి దినేష్ కుమార్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గంధోటి హరిప్రసాద్, సంయుక్త కార్యదర్శులు ఉమాశంకర్, కుబేంద్రన్ తదితరులు శుక్రవారం సాయంత్రం గోపీనాథ్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు మాట్లాడుతూ జర్నలిజంలో ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. అనంతరం గోపీనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిలో మనోధైర్యాన్ని నింపారు.

# దేశ పండుగలో పాల్గొన్న మాజీ ఆర్పీ ఎఫ్ డా షేక్ ఫరీద్ బాబా

రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 15

పట్టణంలోని ఆర్పీ ఎఫ్ స్టేషన్లో స్వాతంత్ర దినోత్సవాన జాతీయ జెండాను ఆర్పీ ఎఫ్ ఇన్స్పెక్టర్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా సంఘ సేవకుడిగా ప్రఖ్యాత గాంచిన ఎం ఏ జబ్బార్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా షేక్ ఫరీద్ బాబా పాల్గొన్నారు. డా షేక్ ఫరీద్ బాబా స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ మన భారతదేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను మన అంతర్య హృదయపూర్వకంగా స్మరించి విశ్వంలో జీవిస్తున్న ప్రతి భారత సంతతి పౌరులు మన భారతదేశంలోని ప్రతి భారతీయ పౌరులు అందరును గుర్తుంచుకోవాలి, మన భారతదేశం స్వేచ్ఛ స్వతంత్రాలు కోసం స్వాతంత్య్ర పోరాటంలో ప్రాణాలర్పించిన వీరులను, సమరయోధులను, త్యాగధనులను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని, మన భారతదేశం యొక్క 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కులము మతము భేదము లేకుండా సకల కులాలు సమూహముగా ఏర్పడి ఉండాలని. మన భారత మాత ప్రేమను చాటి చెప్పే విధముగా ప్రేమ ఆప్యాయత అనుబంధాలు అనురాగాలు అభిమానం ఒకరి పట్ల ఒకరు ప్రేమ కలిగి ఈ భారతదేశంలోని మనము జీవించాలని మన సమరయోధుల త్యాగాలను ప్రాణాలర్పించిన వీరులు కోరుకున్న స్వాతంత్య్రం మనకు




అందించినటువంటి విషయం గుర్తుంచుకోవాలని, మన భారతదేశంపై ఎగురుచున్న మువ్వన్నెల త్రివర్ణపతాకసిప్పాంలో మనమందరమును క్షుప్తముగా ఇమిడి ఉన్నామన్న దృశ్యమును మనమందరమును జాతీయ ముద్దుబిడ్డలు గా ఉన్నామని మన భారతదేశ%ి% గుర్తు చేస్తుందని మనం గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మన జాతీయ జెండా త్రివర్ణ పతాక కీర్తిని తూర్పు పడమర ఉత్తర దక్షిణ విస్తరింప చేయుచున్న విత్రాంతి ఆర్పిఎఫ్ ఉద్యోగులను ఎం ఏ జబ్బార్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు సామాజిక సేవకులైన డాక్టర్ షేక్ ఫరీద్ బాబా, భరత్ యానాది గిరిజన రక్షణ సంఘం, సామాజిక సేవకుడు జాతీయ అధ్యక్షులు సిద్ధయ్య పువ్వుల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనియత విద్య బోధకుల సూపర్వైజర్స్ అసోసియేషన్. ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సిద్ధయ్య పువ్వుల సత్కారాన్ని అందించి, హరిజన గిరిజన ముస్లిం బీసీఓసీబిసి ఓసి క్రైస్తవులు అందరును క్షేమంగానూ సంతోషంగానూ సమాధానముగాను రక్షణ సంపూర్ణ ఆరోగ్యముతో సకల సంపదలతో నిండుగా ఉండాలని కోరారు. మన భారతదేశంలో నివాసం చేయుచున్న భారతీయులకును మరి ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జీవిస్తున్న భారతీయులకును 79 వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియచేసారు.

# ఆంధ్రప్రదేశ్ పశుసంపదను కాపాడేందుకు కృషి చేయాలి



### పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి

నెల్లూరు స్వర్ణ సాగరం ఆగస్టు 15

ఆంధ్రప్రదేశ్ లో పశుసంపదను పెంచే విధంగా సమిష్టి కృషి అవసరమని ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ పేర్కొన్నారు.ఆగస్టు 15 సందర్భంగా గుంటూరు పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు అవార్డులు ప్రశంసా పత్రాలు అందజేశారు. .పాల ఉత్పత్తి పెంచేందుకు సమిష్టి కృషి అవసరమన్నారు పశుపోషకుల సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు

## ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న సురేష్ బాబు

కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 15



79 వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఒంగోలు పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో వెలిగండ్ల మండలంలో వెలిగండ్ల సర్పంచ్ గా ప్రజలకు సేవలందించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి మరియు ప్రకాశం జిల్లా గౌరవ శ్రీ కలెక్టర్ %c% మెజిస్ట్రేట్ తమీమ్ అన్సారియ చేతుల మీదుగా ఉత్తమ సేవలందించినందుకు ఉత్తమ పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు.వెలిగండ్ల మండలంలోని ప్రజలు నాయకులు శ్రేయోభిలాషులు అభినందించారు.

# డక్కిలి 108 పైలెట్ గోపి కి ప్రశంసా పత్రం అందజేసిన జిల్లా వైద్య అధికారి

స్వర్ణసాగరం ప్రతినిధి డక్కిలి



తిరుపతి జిల్లా డక్కిలి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అంబులెన్స్ పైలెట్ గా విధులు నిర్వహిస్తున్న ఎన్.గోపి చేసిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా,79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా తిరుపతి జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్ ప్రశంసా పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్,మాట్లాడుతూ అత్యవసర సమయంలో మీరు చూపే వేగం,సహాయం,నిబద్ధత, సమయస్ఫూర్తి,తక్షణ సేవ వలన ప్రాణాలను రక్షించగలిగే మీ సేవలు అమూల్యమైనవని,మీరు నిరంతరం సేవా భాగంలో ఎన్నో ప్రాణాలను కాపాడాలని,మీకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలియజేశారు.

# ఎందరో మహానుభావుల త్యాగల ఫలితమే79వ స్వాతంత్ర దినోత్సవం

: స్వర్ణ సాగరం గుడిపాల ఆగస్టు 15:



ఎందరో మహానుభావుల త్యాగల ఫలితంగానే నేడు స్వేచ్ఛ -స్వాతంత్రం అనుభవిస్తున్నామని గుడిపాల ఎం పీ డీ వో ఓ శిరీష, ఎం పీ పీ ప్రసాద్ రెడ్డి లు అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం కనివిని ఎరుగని విధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం పీ డీ వో ఓ శిరీష కలసి ఎం పీ పీ ప్రసాద్ రెడ్డి వైస్ ఎం పీ పీ నాగరాజ్ యాదవ్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎం పీ పీ ప్రసాద్ రెడ్డి లు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగల ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తులు చేసిన సేవలు, త్యాగాలు మరవలేనివన్నారు. స్వాతంత్ర వేడుకలను నిరాడంబరంగా జరుపుకుంటున్నామని చెప్పారు. త్యాగమూర్తులను స్మరించుకోవడం అందరి కర్తవ్యమని, దేశంలో అమలవుతున్న ప్రజాస్వామ్య వ్యవస్థ రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ గణపతి, ఎ ఓ కుమార్ కార్యాలయ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశ్రమంలో ఆగస్టు 15 వేడుకలు

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఆగస్టు 15

గాంధీజీఆశ్రమంలో ఆగస్టు 15 ,79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సాయిరాం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు కొత్త కాలం సెంటర్ నుండి మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం వరకు 300 మంది విద్యార్థులు,ఉపాధ్యాయులు,150 మీటర్ల జాతీయ జెండాతో దేశభక్తి పాటలతో మరియు నినాదాలతో ప్రజలలో దేశభక్తి స్ఫూర్తిని నింపుతూ, దాదాపు 5 కిలోమీటర్లు పిల్లలందరూ నడిచి మన ఆశ్రమానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీ ఆశ్రమ కో కన్వీనర్ మరియు ఆశ్రమ కమిటీ సభ్యులు వారికి ఆహ్వానం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా మన జాతీయ జెండాను ఆశ్రమ కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరు వేయడం జరిగింది. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి ఆశ్రమ కమిటీ సభ్యులు కందికట్టు.రాజేశ్వరి, విజయశ్రీ, మరియు సాయిరాం స్కూల్ డైరెక్టర్ రాధా రాణి, బిజెపి మండల అధ్యక్షులు కైలాస శ్రీనివాసులు రెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ స్థలదాత పొనక. కనకమ్మ విగ్రహానికి ఆశ్రమ కమిటీ సభ్యులు గంపల. మంజుల, సాయిరాం స్కూల్ ఉపాధ్యాయులు పట్టు వస్త్రము మరియు పూలమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ ఈనుటందారమైనటువంటి వేరుశనగపప్పు మరియు బెల్లం పిల్లలందరికీ అందించారు, ముందుగా ఆశ్రమ కో కన్వీనర్ నెల్లూరు రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ మహాత్ముడు నడియాడిన నేల స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో



పులకించిన పుణ్యభూమి. సమరయోధులలో స్ఫూర్తిని రగిల్చి పురిటి గడ్డ, మహాత్మా గాంధీ సుహస్తాలతో ప్రారంభించిన మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో ఇంత గొప్పగా ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అదేవిధంగా ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని విజయవంతంగా చేసినటువంటి సాయిరాం స్కూల్ డైరెక్టర్ రాధా రాణి అదేవిధంగా కరస్పాండెంట్ జగదీష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆశ్రమ కమిటీ సభ్యులు గణేశం.దయాకర్ రెడ్డి మన ఆశ్రమం యొక్క విశిష్టతను వివరించారు. నెల్లూరు.శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ఖాళీ సమయాల్లో పాఠ్యపుస్తకాలే కాకుండా స్వతంత్ర ఉద్యమ నాయకుల యొక్క జీవిత విశేషాలను కూడా చదువుకోవాలని అదేవిధంగా వారికి ఇష్టమైన పుస్తకాలను కూడా చదివేది అలవర్చుకోవాలని ఆయన తెలియజేశారు.

ఆశ్రమ కమిటీ సభ్యులు కందికట్టు రాజేశ్వరి, గంటా విజయశ్రీ, షేక్ అల్లా బక్షు, గంపల మంజుల, నారాయణ, మస్తాం.చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రెడ్డిపోగు.సుధాకర్,గ్రామస్తులు దువ్వూరు పాపిరెడ్డి, బిజెపి మండలాధ్యక్షులు కైలాసం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు స్వతంత్ర దినోత్సవం యొక్క విశిష్టతను ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా చెప్పడం జరిగింది. అనంతరం సాయిరాం స్కూల్ లో నిర్వహించిన ఆటల పోటీల్లో బహుమతుల పొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది మరియు సాయిరాం స్కూల్ డైరెక్టర్ మరియు కరస్పాండెంట్ మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయిరాం స్కూల్ ఉపాధ్యాయులు, పెద్ద ఎత్తున స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు





కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 15

భరతమాత స్వేచ్ఛకోసం ఎందరో వీరులు ప్రాణత్యాగాల ద్వారా స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముందుగా స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలుకు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ చేతులు మీదిగా ఎరుగ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఇవాళ సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగిరే సమయం. దేశ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. రాజ్యాంగం మనకు అనునిత్యం మార్గదర్శకత చేస్తుందన్నారు. ఎందరో మహానుభావులు ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారన్నారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్ ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చి దిద్దారన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే కార్మికులకు హెల్త్ కిట్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, మేనేజర్ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్న కేశవులు, మున్సిపల్ వైస్ చైర్మన్ లు పులి శాంతి, మాణిక్య రావు, కౌన్సిలర్స్ తమ్మనేని సుజాత, దేవకీ రాజీవ్, దేవరాజు, మున్సిపాలిటీ అధికారులు, మెప్మా, సచివాలయం, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సామాగ్రి పంపిణీ చేసిన ఆషా సంస్థ జూలియన్ రాజు



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 15

రేణిగుంట మండలంలోని వెద్దుల్ల చెరువు ఎస్టీ కాలనీ లోని పాఠశాలలో శుక్రవారం ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, పాఠశాల కో ఆప్షన్ సభ్యులు జూలియన్ రాజు ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యా కమిటీ చైర్మన్ అపర్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ ఎందరో మహనీయులు ప్రాణాలు అర్పించి స్వతంత్రం తీసుకుని రావడం వల్లనే మనం స్వేచ్ఛ గా బతుకుతున్నామని అన్నారు. అటువంటి మహనీయుల్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు రాణించాలని కోరారు. గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం ఆషా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యా సామాగ్రిని పంపిణీ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు న్యాయవాది ఉదయ్ కుమార్ రెడ్డి, మేకల రమేష్, వెంకటాద్రి యాదవ్, బ్రహ్మాచారి, ప్రధాన ఉపాధ్యాయుడు మేఘనాథ్, ఉపాధ్యాయులు రాజశేఖర్ నాయుడు, చంద్ర వర్ధిని, అంగన్వాడి కార్యకర్త గంగాదేవి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## డక్కిలి సబ్ స్టేషన్ నందు ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



స్వర్ణ సాగరం ప్రతినిధి డక్కిలి

తిరుపతి జిల్లా డక్కిలి మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ నందు స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యుత్ శాఖ సిబ్బంది అందరూ కలిసి విద్యుత్ స్టేషన్ ను సర్వాంగ సుందరంగా అలంకరించారు. స్వాత్రంత్ర సమరయోధుల చిత్ర పటాలకు నివాళులు అర్పించిన అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ ఎల్ ఎం అక్కుర్తి వెంకటేశ్వర్లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ జడపల్లి ప్రసాద్ లకు డివిజన్ స్థాయిలో నాయుడుపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు చేతుల మీదగా ఉత్తమ సేవా ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో డక్కిలి అసిస్టెంట్ ఇంజినీర్ అశోక్ కుమార్, ఎల్ ఐ లు వెంకయ్య, ఎల్ ఎం లు పొలబాబు, రవి వెంకటేశ్వర్లు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చట్టం అందరిదీ- ఉత్తమ అవార్డు.. ఎస్సై సుమన్



శ్రీ రంగరాజపురం :స్వర్ణ సాగరం: (ఆగస్టు 15)

79వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని జిల్లా కేంద్రం పోలీస్ గ్రౌండ్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ సుమన్ కి ఉత్తమ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఎస్సై మండలంలో చట్టం ముందు ఎవరు చుట్టం కాదని, తన పరిధిలో తన కర్తవ్యాన్ని చాటి చెప్పారు. ఆయన చేసిన సేవలకు గాను ఉత్తమ అవార్డును జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ద్వారా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు గ్రహీతకు మండలంలోనే కాకుండా, జిల్లా స్థాయి నుంచి పోలీస్ శాఖ, రాజకీయ శాఖే కాకుండా, అన్ని వర్గాల నుంచి ప్రశంసలు వెదజల్లారు.

## డోర్నకల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





స్వర్ణ సాగరం డోర్నకల్ ఆగస్టు 15

డోర్నకల్ పట్టణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ సమైక్యత, దేశభక్తిని చాటే విధంగా మైనార్టీ కళాశాల, సెయింట్ ఆగ్నెస్, కేజిబివి, విద్యార్థులు జాతీయ జెండాలు చేతబూని, ప్రధాన వీధుల్లో ప్రదర్శన జరిపారు. పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలు, వసతి గృహాలు, కళాశాల, పాఠశాలలో రైల్వే స్టేషన్ ఆవరణంలో మైనార్టీ కళాశాల ప్రిన్సిపల్ దాసరి స్వప్న, సెయింట్ ఆగ్నెస్ పాఠశాల యాజమాన్యం హెలెన్ రాణి, ఆంతోని నేతృత్వంలో దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మైనార్టీ విద్యార్థులు పిరమిడ్ ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. అలాగే మైనార్టీ పాఠశాల ప్రిన్సిపల్ రిజ్వాన జాతీయ జెండా ఎగరవేసి వేడుకలు జరుపుకున్నారు. తాసిల్దార్ ఇమ్మానియేల్ జాతీయ జెండా ఎగరవేసి పండుగల జరుపుకున్నారు.

## శ్రీ కాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీ కాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యం. వేణుగోపాల్, కార్యదర్శి కందేరి కార్తీక్ నాయుడు, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, మరియు సీనియర్ పాత్రికేయుల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ యం. వేణుగోపాల్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ నాగమల్లి దుర్గా ప్రసాద్, వినయ్, వజ్రం కిషోర్, గౌరవ సలహాదారులు బి. చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు షేక్ రఫీ, జయ శ్యామ్, నత్తం హరిబాబు, కార్య నిర్వహక కార్యదర్శి దన శేఖర్, సీనియర్ పాత్రికేయులు ఈశ్వరయ్య, వెంకటేష్, రమేష్, విజయ్ భాస్కర్, కామేష్, యాసిన్, మోహన్ రాజ్, బాలు, బాలాజీ, వినయ్ కుమార్, మేయిదీన్, బాబ్జాన్, చక్రపాణి, చాంద్ బేగం, జూమ్ లేసా పాత్రికేయ మిత్రులు, భారత్ స్కౌట్స్ విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విశిష్ట సేవకు-ప్రతిభా సేవా పురస్కారం

శ్రీరంగరాజపురం: స్వర్ణసాగరం: (ఆగస్టు 15)



ప్రభుత్వం అందించు పలు పథకాలను, స్వచ్ఛంద సంస్థల ద్వారా పేదలకు ప్రయోజనం చేకూర్చిన విశిష్ట సేవలు అందుకుగాను స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం చిత్తూరు కేంద్రంగా జరిగిన 79న స్వాతంత్ర ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ల చేతుల మీదుగా సేవా రంగ ప్రశంస అవార్డును ఎస్ కె మునికృష్ణయ్య అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతకు స్థానిక గ్రామంతో పాటు, మండల నాయకులు, జిల్లా నాయకులు ప్రశంసలు తెలిపారు.

## తవణంపల్లి తహసీల్దార్ సుధాకర్‌కు ఘన సన్మానం



రెండోసారి జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక

స్వర్ణసాగరం తవణంపల్లి, ఆగస్టు 15:

చిత్తూరు జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా రెండోసారి ఎన్నికైన తవణంపల్లి తహసీల్దార్ సుధాకర్ని, ద. తవణంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ,ౘ "సుధాకర్ రెవెన్యూ సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో ముందుండి పనిచేశారు. మండల కార్యాలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశారు. భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్ఠాత్మక పదవులు అలంకరించాలి" అని ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి. చిన్నయ్య, జయచంద్ర, ప్రతాప్ రెడ్డి, రాజశేఖర్, హరి, షణ్ముగం, మహేంద్ర, జి.సి. బాబు తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణలో మాజీ సైనికుడు మునీర్ బాషా

రైల్వే రక్షక భటుల త్రివర్ణావిష్కరణ లో మాజీ సైనికులు, రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 15

పట్టణ రైల్వే స్టేషన్ ఆవరణలో ఉన్న రైల్వే రక్షక భటుల ఆవరణలోని సతీ సమేత మహాత్మా గాంధీ కస్తూర్బా విగ్రహన మాజీ సైనికుడు మునీర్ బాషా కొబ్బరి కాయను కొట్టి పూజ ఆరంభించి జెండా ను రైల్వే రక్షక భటుల ఇన్స్పెక్టర్ ఆవిష్కరించారు. జాతీయ జెండాకు వందనం సమర్పించారు. జాతీయ గీతాన్ని లయబద్ధంగా ఆలపించారు. రైల్వే పోలీసులు విచ్చేసిన వారందరికీ మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో రైల్వే రక్షక భటులు, మాజీ సైనికులు, రైల్వే రిటైర్డు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారలు



కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 15

79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఒంగోలు పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో కనిగిరి రెవెన్యూ డివిజనల్ పరిధిలోని రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో ఉత్తమ సేవలందించిన కనిగిరి ఆర్డీఓ సీ సీ గా పని సేస్తున్నన్న రజని బాబు, తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్ ఐ సుధాకర్, వి ఆర్ ఓ బసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి, ఆంధ్రపదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి మరియు ప్రకాశం జిల్లా గౌరవ శ్రీ కలెక్టర్ % మెజిస్ట్రేట్ తమీమ్ అన్సారియ చేతుల మీదుగా ఉత్తమ సేవలందించినందుకు ఉత్తమ పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## ఉత్తమ సేవలకు అవార్డు



స్వర్ణ సాగరం ఓజిలి ఆగస్టు 15:

మండలంలోని కురుగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సీఈవోగా పనిచేస్తున్న ఏకాంబరం రవీంద్రయ్య కు ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డు కు ఎంపికయ్యారు. గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రవీంద్రయ్య కు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఎమ్మెల్యే సునీల్ కుమార్ మీదగా శుక్రవారం అవార్డు అందుకోవడం జరిగింది. సహకార సంఘంలో ఉత్తమ సేవలు అందించినందుకు ప్రభుత్వం గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడం ఎంతో సంతోషకరమని సీఈవో ప్రకటనలో తెలిపారు. సీఈఓ కు అవార్డు ఎంపిక కావడంపై సహకార సంఘం సిబ్బంది, ప్రజలు, రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రశంసా పత్రం



నాగలాపురం -స్వర్ణ సాగరం,ఆగష్టు 15:

తిరుపతి తారకరామ స్టేడియంలో నిర్వహించిన 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలో విధి నిర్వహణలో ప్రత్యేక ప్రతిభ చూపిన నాగలాపురం మండలం టి.పి.కోట, బీరకుప్పం సచివాలయాల్లో వ్యవసాయ సహాయకులుగా విధులు నిర్వహించి బదిలీపై ప్రస్తుతం పిచ్చాటూరు మండలంలోనీ వెంగళత్తూర్ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ సహాయకుడు యం. జాబిఉల్లా కు స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో ప్రత్యేక ప్రతిభా పురస్కారం ( ప్రశంస )అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

స్వర్ణసాగరం



# అమ్మ ఒడి ట్రస్ట్ ఫౌండర్ చెరుకూరి పద్మనాభ నాయుడు కు 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా సేవా పథకం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 15

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం నల్లగా%శీ%పల్లి గ్రామానికి చెందిన చెరుకూరి పద్మనాభ నాయుడు చిత్తూరు అమ్మ ఒడి ట్రస్ట్ ఫౌండర్ గా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దాదాపు 1800కు పైగా జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో అనాధ శవాలకు అమ్మ ఒడి ద్వారా దగ్గరుండి అంత్యక్రియలు జరిపించారు. తల్లిదండ్రులు సంపాదించిన సంపాదన దోచుకుని చివరికి వయసు మీరిన తర్వాత భార్య మాటలు విని వారిని పట్టించుకోకుండా అనాధ శరణాలయాల్లో చేర్పిస్తున్నటువంటి తరాన్ని మనం చూస్తున్నాం. పద్మనాభ నాయుడు ఆలోచనల మేరకు ఎంతోమంది కుమారులు వదిలివేసిన తల్లిదండ్రులకు అంత్యక్రియలు జరిపిస్తే మనం సమాజంలో గుర్తుండిపోతాం వారికి మంచి చేసిన వారు అవుతాం అనే దిశగా ఆలోచించి ఎంతోమంది చనిపోయిన వారికి అంత్యక్రియలు చేసిన ఘనత పద్మనాభ నాయుడు తీసుకున్న నిర్ణయం. దీంతో ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం శుక్రవారం జరిగిన 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా చిత్తూరు డిటిసి మైదానంలో తనను ఆహ్వానించి కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆధ్వర్యంలో సేవా పథకం పద్మనాభ నాయుడు అందుకున్నారు. తాను చేసిన సేవలను గుర్తించి ఈ దినం సేవా పథకం రావడం పట్ల చెరుకూరి పద్మనాభ నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. తన ప్రాణం ఉన్నంతవరకు ఇటువంటి సేవా కార్యక్రమాలు జరిపిస్తానని చెరుకూరి పద్మనాభ నాయుడు పత్రిక ముఖంగా తెలిపారు

# స్వాతంత్ర దినోత్సవం... అమ్మవారి సాక్షిగా పేదలకు అన్నదానం..



శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: (ఆగస్టు 15)

79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని గంగమ్మ గుడి గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ ఆరిమాని గంగమ్మ సన్నిధిలో తెలుగు యువత యువ నాయకుడు అధ్యక్షుడు పైనేని మురళి పేదలకు అన్న ప్రసాదం అందించారు. అనంతరం మండల నేతలు స్వాతంత్ర సమరయోధులను తలచుకుని మండలంలోని ప్రజలు శాంతికి, న్యాయానికి, చట్టానికి కట్టుబడి నడిచే వారికి ఎల్లప్పుడు తోడుగా ఉంటారని ఆకాంక్షించారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



## పట్టణ అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి.

స్వర్ణ సాగరం(నాయుడుపేట) ఆగస్టు 15.

79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని బిజెపి కార్యాలయం బిజెపి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి,వందన సమర్పణ చేసి,జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన మహనీయులను స్మరించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తడుకు చందు కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, అమరావతి రామయ్య, తరుణ్, గురు ప్రసాద్ ,పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల నందు ఘనంగా స్వతంత్ర దినోత్సవం సెలబ్రేషన్





స్వర్ణ సాగరం - వెంకటగిరి

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం రాజా వీధిలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల నందు ప్రిన్సిపాల్ ఆలూరు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా 79 స్వతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపాల్ మరియు పాఠశాల సిబ్బంది అందరూ కలిసి జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు, అనంతరం విద్యార్థులు పలు సంస్కృత కార్యక్రమాలు జుంబా డాన్స్, డంబెల్స్, కోలాటం, లెజిమ్స్, పిరమిడ్స్నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆలూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 15 న దేశవ్యాప్తంగా మతపరంగా జరుపుకునే భారత స్వాతంత్ర్య దినోత్సవం , జాతీయ దినోత్సవాల జాబితాలో గొప్ప స్థానాన్ని కలిగి ఉంది, ఎందుకంటే ఇది ప్రతి భారతీయుడికి కొత్త ప్రారంభం, 200 సంవత్సరాలకు పైగా బ్రిటిష్ వలసవాదం బారి నుండి విముక్తి యుగం ప్రారంభం గురించి గుర్తు చేస్తుంది. 1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ వలసవాదం నుండి స్వతంత్రంగా ప్రకటించబడింది తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్ పంచి స్వతంత్ర దినోత్సవం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ చంద్రశేఖర్, ప్రైమరీ ఇంచార్జ్ దివ్య, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్రీలక్ష్మి, పి ఈ టి లావణ్య, మరియు పాఠశాల సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు

# దేశభక్తి గీతం యూట్యూబ్ లో వీడియోలను విడుదల చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు




## సైనికా.. ఓ.. సైనికా..దేశ భక్తి గీతం రూప కర్త జయచంద్రను అభినందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు.

చిత్తూరు, స్వర్ణ సాగరం, ఆగస్టు 15

దేశ సరిహద్దుల్లో సైనికులు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను ఇతివృత్తంగా చేసుకొని జయచంద్ర అనే యువకుడు రూపొందించిన సైనిగా ఓ సైనిక అనే గీతాన్ని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తన కార్యాలయంలో లాంచన%శీ%గా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆగస్టు 15 సందర్భంగా దేశభక్తి గీతాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు.దేశ సరిహద్దుల్లో సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలను అలాగే వారు చేస్తున్న సాహసాలను ఇంటికి కట్టినట్లు చూపించడం అందుకు తగ్గట్టు గీత రచయిత గేయాన్ని రాయడం పాడడం వంటివి అద్భుతంగా ఉందని కితాబు ఇచ్చారు.గేయ రచయిత యాక్టర్ దర్శకత్వం వహించిన పాటూరి జయ చంద్ర మాట్లాడుతూ స్వతహాగా దేశ భక్తుడని దేశ సరిహద్దుల్లో సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలను పై తాను స్పందించి వారికి ఒక బహుమతిగా ఇస్తున్నట్లు తెలిపారు అలాగే దేశ సరిహద్దుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి ఈ పాట అంకితమిస్తున్నట్లు కూడా జై చంద్ర తెలిపారు.

# నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ ని సన్మానం.



## శ్రీపోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు

స్వర్ణ సాగరం(నాయుడుపేట) ఆగస్టు 15.

నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీని నాయుడుపేట గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు తోపాటు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. నాయుడుపేట పట్టణంలోని షేక్. రఫీ నివాసంలో శుక్రవారం శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ తో పాటు కమిటీ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు షేక్ రఫీకి శాలవలు కప్పి సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ సభ్యులు నిత్యం కృష్ణారెడ్డి,పి. హైమావతి, తెలుగుదేశం పార్టీ నాయకులు వినుకొండ ధనంజయ,మల్లాం రవికుమార్,సునీత తదితరులు పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులుకు సేవా పథకం






బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 15

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు-పాళ్యం మండల అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ కత్తి శ్రీనివాసులు కు విధి నిర్వహణలో అంకిత భావంతో విధులు నిర్వహించినందుకు సీఐ సేవలను గుర్తించి చిత్తూరు జిల్లా ఎస్పీ మణి కంఠ చందోలు శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా చిత్తూరు డీటీసీ మైదానంలో చిత్తూరు జిల్లా ఎస్పీ మణి కంఠ చందోలు ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రశంశా పత్రం అందించారు.ఈ సందర్భంగా బంగారుపాళ్యం సిఐ కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ, తమ స్టేషన్ పరిధిలో సిబ్బంది చేస్తున్న వృత్తిలో మరింత చొరవ చూపి ప్రజలకు న్యాయం చేసే దిశగా, తమ పోలీస్ స్టేషన్ లో గుర్తింపు తీసుకురావడం పట్ల తమకు ఈ సేవా పథకం లభించినట్లు, దీనిపై పోలీస్ స్టేషన్ సిబ్బందిని సీఐ కత్తి శ్రీనివాసులు అభినందించారు. తనతోపాటుబంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పి.సి సుధాకర్ కు సేవా పథకం లభించడం ద్వారా పోలీస్ స్టేషన్ కు మరింత గుర్తింపు తీసుకురావడం పట్ల తోటి పోలీసు సిబ్బంది సుధాకర్ ను అభినందించారు. పోలీస్ సిబ్బందికి సూచనలు ఇస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే వారి పట్ల మరింత అంకితభావంతో పనిచేస్తూ పోలీస్ స్టేషన్ కు మరింత మంచి పేరు తీసుకురావాలని పోలీస్ సిబ్బందికి సిఐ కత్తి శ్రీనివాసులు సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, జీడి నెల్లూరు ఎమ్మెల్యే థామస్, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

# బంగారుపాళ్యం మండలం లోని ప్రభుత్వ కార్యాలయాల్లో 79వ స్వాతంత్ర వేడుకలు





బంగారుపాళ్యంస్వర్ణసాగరం.ఆగస్టు 15

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బాబు రాజేంద్ర ప్రసాద్,పోలీస్ స్టేషన్లో కత్తి శ్రీనివాసులు,ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్ శిరీష,ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ నాగేశ్వరావు,వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారిని భారతి, ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీడీఓ మహేష్ తదితర ప్రాంతాల్లో 79 వ స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.పోలీస్ స్టేషన్లో సీఐ కత్తి శ్రీనివాసులు శుక్రవారం ఉదయం 8:30 గంటలకు సిబ్బంది ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్,సిఐ కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ,79 సంవత్సరాలకు మునుపు మన బ్రతుకులు బ్రిటిష్ వారి చేతిలో ఉండేవని, వారి నుండి విముక్తి పొంది ఎందరో మహానుభావులు స్వతంత్రం కోసం జైలు శిక్షలు అనుభవించి స్వతంత్రం తీసుకురావడం జరిగిందని, వారి ఫలితంగానే ఈరోజు మనకు అనేక విధాలుగా మన బ్రతుకులు మనం స్వతంత్రంగా బ్రతుకుతున్నామని, కావున ఆ మహానుభావులైన గాంధీజీ, నెహ్రూ,వల్లభాయ్ పటేల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎంతోమంది దేశ నాయకులు లాంటి వారికి మనం ఈ దినం చేతులెత్తి నమస్కరిస్తున్నామని వారి పోరాటం వలనే వారిని పూజించి దేవుళ్లతో సమానంగా మ్రొక్కడం జరుగుతుందని వారికి ఎప్పటికీ మనం రుణపడి ఉండాలని వారు తెలియజేశారు

# డక్కిలి హైస్కూల్ నందు 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



స్వర్ణ సాగరం ప్రతినిధి డక్కిలి

తిరుపతి జిల్లా డక్కిలి మండలం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ఎం గీతా మాట్లాడుతూ మనుషులు పుడతారు చనిపోతారు కానీ కొందరు మాత్రం చరిత్రలో నిలిచిపోతారు తమ జీవితాన్ని పణంగా పెట్టి మానవజాతి ఉన్నంతవరకు చిరస్థాయిగా నిలిచిపోయే వారిని మృతంజీవులు అంటారని,కోటానికోట్ల జనంలో బహు కొద్ది మంది మాత్రమే ఇలాంటి వారు ఉంటారని ప్రతి జాతిలోనూ ఈ తరహా మహానుభావులు పుట్టి తమ సేవలతో పునీతులయ్యారని,అలాంటి వారిలో మన తెలుగు జాతి వారు కూడా ఉన్నారని స్వతంత్రం కోసం తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన యోధులకు శ్రద్ధాంజలి తెలిపారు.అనంతరం 2023-2024,2024-2025, సంవత్సరంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతిలో ప్రతిభను చూపి అత్యున్నతమైన మార్కులతో విజయం సాధించిన కొంతమంది విద్యార్థులకు గడ్డం పెంచలరెడ్డి, మరియు చెలికం భాస్కర్ రెడ్డి కుమారుడు నరేష్ రెడ్డి, ప్రైజ్ మనీ అందజేశారు.

# ఎందరో త్యాగ వీరుల త్యాగఫలం నేటి స్వాతంత్ర దినోత్సవం



కోట ఎస్సై పవన్ కుమార్

కోట స్వర్ణసాగరం ఆగస్టు15

ఎందరో త్యాగ వీరుల త్యాగాల ఫలితంగా అందరూ సంతోషంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని కోట ఎస్సై పవన్ కుమార్ అన్నారు.కోట మండలం కోట పోలీస్ స్టేషన్ లో ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్సై పవన్ కుమార్ వారి సిబ్బంది జాతీయ జెండాను ఎగరవేసి జండా వందనం చేశారు.అనంతరం అంగన్వాడి చిన్నారులకు,హాస్టల్ విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టి కోట మండల ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోట ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు.దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ఎందరో వీరులు తమ ప్రాణలను పణంగా పెట్టి దేశ స్వాతంత్రం కోసం పోరాటం సాగించారన్నారు.ఈ పోరాటంలో ఎంతోమంది దేశ నాయకులు తమ ప్రాణాలను అర్పించి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారన్నారు. గాంధీ,సుభాష్ చంద్రబోస్,భగత్ సింగ్,నెహ్రూ,సర్దార్ వల్లభాయ్ పటేల్,అల్లూరి సీతారామరాజు వంటి వీరుల త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని దేశం కోసం సేవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఓటర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# తొట్టంబేడు మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా



స్వర్ణ సాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పి. సురేందర్ నాథ్ ఆధ్వర్యంలో, ఎంపీపీ ఉన్నం నిర్మల ఘనంగా జెండా ఆవిష్కరణ చేశారు. జడ్పీటీసీ అర్చన దేవి, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.తదుపరి, తొట్టంబేడు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భారతి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు. తదుపరి ఎంఈఓ కార్యాలయంలో ఫారెస్ట్ కార్యాల యంలో నీటి పారుదల కార్యాలయంలో కూడా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది

# విద్యుత్ శాఖ అవార్డు గ్రహీతలకు అభినందనలు..



స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 15.

నాయుడుపేట విద్యుత్ శాఖలో విశిష్ట సేవలందించి స్వాతంత్ర్య దినోత్సవ ప్రశంసా పత్రాలు అందుకున్న అవార్డు గ్రహీతలైన నాయుడుపేట ఏపీఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వి వరప్రసాద్ రెడ్డి, ఉత్తమ రెవిన్యూ అధికారి ఎ ఎ ఒ శ్రీలత లకు నాయుడుపేట డివిజన్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై శ్రీనివాసులు తోపాటు పలువురు విద్యుత్ శాఖ అధికారులు అభినందనలు తెలియజేశారు.79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా తిరుపతి సర్కిల్ ఎస్ ఈ సురేంద్ర నాయుడు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె వి వరప్రసాద్ రెడ్డి, ఏ ఏ ఓ శ్రీలత లకు విశిష్ట సేవా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయుడుపేట విద్యుత్ శాఖ ఎ ఈ ఈ లు శివ శంకర్,హరికృష్ణ,అనిల్, సబ్ డివిజన్ కార్యాలయ అధికారులు సిబ్బంది అవార్డు గ్రహీతలకు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి,సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

# బ్లూమింగ్ బర్డ్స్ ప్రీ స్కూల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి




బ్లూమింగ్ బడ్స్ ప్రీ-స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ప్రిన్సిపల్ డాక్టర్ గీతా మనోహర్ ఉపాధ్యాయురాలు ప్రీతి అధ్యాపక బృందం మరియు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జాతీయ పతాకావిష్కరణ, దేశభక్తి గీతాలు, నృత్యాలు, వేషధారణ పోటీలు, ప్రసంగాలు వంటి ఆకర్షణీయమైన కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలలో దేశభక్తి భావనను పెంపొందించే ఉద్దేశంతో పలు సాంస్కృతిక ప్రదర్శనలు చోటుచేసుకున్నాయి. చివరగా, పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు, మిఠాయిలు పంపిణీ చేశారు.

# నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



స్వర్ణ సాగరం(నాయుడుపేట) ఆగస్టు 15.

నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి మాట్లాడారు.ఎందరో త్యాగధనుల ప్రాణార్పణ చేయడంతో దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు.పాలకులు స్వాతంత్ర్య ఫలాలను ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం వివిధ సేవలు శాఖల్లో విశిష్ట సేవలు అందించిన పలువురు అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.సురేష్ బాబు,ఎంఈఓ బి.మునిరత్నం, ఏపిఎం ఉమాదేవి,సిడిపిఓ ఉమామహేశ్వరి,పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర వేడుకలు



స్వర్ణ సాగరంబుచ్చినాయుడు కండ్రిగ

మండల కేంద్రంలోని అక్షర పబ్లిక్ స్కూల్ నందు 79వ స్వతంత్ర వేడుకలను కరస్పాండెంట్ ప్రతాప్ ఆధ్వర్యంలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర కోసం ఎందరో మహనీయులు కృషి ఫలితమే ఈరోజు ఈ వేడుకలను దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నాము. అనంతరం విద్యార్థులు స్వాతంత్ర వేడుకలు పలు రకాల సాంస్కృతి కార్యక్రమాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. విద్యార్థులు నాయకుల వేషధారణలతో అలరించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు మహేష్ ఆధ్వర్యంలో మార్చ్ ఫాస్ట్, పిరమిడలతో విద్యార్థులు విద్యార్థులు ప్రత్యేక వేషధారణలతో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ, హై స్కూల్ ఇంచార్జ్ జై కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు.



స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మండలంలోహఔోడవాడలా79వహఔువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడేలాహౌశుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొదటిగా బుచ్చినాయుడు కండ్రిగ పోలీస్ స్టేషన్లు సబ్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో మూడు రంగుల జెండా ఆవిష్కరించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం తహసిల్దార్ శ్రీదేవి ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయము ఎంపీడీవో వెంకటరత్నమ్మ మరియు ఎంపీపీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు .తదుపరి విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్ ,ముని సుబ్రహ్మణ్యంహౌరి సిబ్బందితో కలిసి మూడు రంగుల జండా ఎగరవేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య ఆధ్వర్యంలో పిల్లలచే సాంస్కృతి కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు చేసి ఘనంగా జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. మండలంలోని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలోనూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ శుక్రవారం స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొని .మన దేశ భవిష్యత్తు కోసం పాటుపడిన మన నాయకులు మన స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తులు గురించిహఔధికారులు విద్యార్థులకు వివరించడం జరిగినది .

# పూతలపట్టులో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు





పూతలపట్టు స్వర్ణ సాగరం ఆగస్టు 15

పూతలపట్టు మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రమేష్ బాబు పోలీస్ స్టేషన్లో సిఐ కృష్ణమోహన్ మూడు రంగుల పతాకాన్ని ఎగరవేశారు అదేవిధంగా మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో పంచాయతీ కార్యాలయాల్లో పాఠశాలల్లో గ్రామాలలో జెండాను ఎగరవేసి ఘనంగా జెండా పండుగ చేసుకున్నారు స్వాతంత్ర సమరయోధుల ను స్మరించుకున్నారు సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టారు జెండా పండుగ పాటలు పాడి ప్రజలు ఆకట్టుకున్నారు జెండా పండుగకు వచ్చిన ప్రతి ఒక్కరికి చాక్లెట్లు పంచిపెట్టారు

## శ్రీ కాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయం లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

శ్రీ కాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయం లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యం. వేణుగోపాల్, కార్యదర్శి కందేరి కార్తీక్ నాయుడు మరియు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, సీనియర్ పాత్రికేయుల సమక్షంలో త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన ఎందరో మహనీయుల త్యాగ ఫలితాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ నాగమల్లి దుర్గా ప్రసాద్, వినయ్ , వజ్రం కిషోర్, గౌరవ సలహాదారులు బి. చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు షేక్ రఫీ, జయ శ్యామ్,నత్తం హరిబాబు కార్యనిర్వహక కార్యదర్శి దన శేఖర్, సీనియర్ పాత్రికేయులు ఈశ్వరయ్య, వెంకటేష్, రమేష్, విజయ్ భాస్కర్, కామేష్,యాసిన్, మోహన్ రాజ్, బాలు, బాలాజీ , వినయ్ కుమార్,మేయిదీన్, బాబ్జాన్, చక్రపాణి , చాంద్ బేగం, జూమ్ లేసా, తదితర పాత్రికేయ మిత్రులు ,భారత్ స్కౌట్స్ విద్యార్థిని, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఫోనిక్స్ గ్లోబల్ పాఠశాలలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కోట స్వర్ణసాగరం ఆగస్టు 15

కోట మండలం విద్యానగర్ లోని ఫోనిక్స్ గ్లోబల్ పాఠశాల ఆవరణంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ గుర్రం గౌతమ్ ఆధ్వర్యంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడి హృదయం గర్వంతో నిండే రోజు,బానిస సంకెళ్లను తెంచుకున్న రోజు,మనందరికీ స్వేచ్ఛా వాయువులు పంచిన రోజు అని తెలిపారు.రాష్ట్ర ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులకు ప్రతి ఒక్కరు స్మరించుకుని మనస్ఫూర్తిగా నివాళులు అర్పించాల్సిన బాధ్యత అందరికీ ఉందన్నారు.భవిష్యత్తులో భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా నిలిచే రోజు తొందరలోనే ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.కవ్వింపు చర్యలకు పాల్పడే శత్రు దేశాలకు తగురీతిలో గుణపాఠం చెప్పే స్థాయికి ఎదిగిన భారతదేశ సత్తాను కొన్ని అగ్రగామి దేశాలు ఓర్వలేకున్నాయని చెప్పారు.ప్రపంచ దేశాలు భారతదేశాన్ని ముందుండి నడిపించాలని కోరే రోజులు ఎంతో దూరంలో లేవని తెలియజేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ స్వాతంత్ర సమరయోధులు వేషాల్లో ప్రదర్శించారు.పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు,స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## 'స్త్రీ శక్తి ' పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సేవలను ప్రారంభించిన రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘాదేవి



కొయ్యలగూడెం స్వర్ణ సాగరం

ఆంధ్ర రాష్ట్రంలో మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్త్రీ శక్తి పేరున ఉచిత బస్సులు ప్రవేశ పెట్టడం హర్షించదగ్గ విషయమని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి పేర్కొన్నారు, స్థానిక ఆర్టీసీ బస్సు స్టాప్ వద్ద ఉచిత బస్సును ఆమె ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అన్ని విధాల సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఎన్నికల్లో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలలో స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం ప్రవేశ పెట్టడం సంతోషకరమని మహిళలంతా ఉచిత బస్సులను వినియోగించుకోవాలని ఆమె తెలిపారు,ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణారావు, దొడ్డపనేని దుర్గాదేవి, నలపర్తి ఝాన్సీ రాణి, కాకి లక్ష్మి, కొత్త రమ, బలుసు నాగేశ్వరరావు, పులపల్లి వెంకటరావు, రాచూరి మదన్, కర్రీ సత్యనారాయణ, దొడ్డపనేని ఆంజనేయులు, కాగితాల గోపి, పడమట రవి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో మహిళలకు ఉచితబస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

తొలి ప్రయాణం వెంకన్న వద్దకు- శ్రీకాళహస్తి నుంచి తొండమనాడు గ్రామానికి ఆర్టీసీ బస్సు లో ప్రయాణించిన బొజ్జల బృందమ్మ





స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో ప్రారంభించగా శ్రీకాళహస్తి పట్టణంలో శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించారుఆర్టీసీ ప్రాంగణం లో తొలి బస్సును నడిపిన ఆయన ప్రారంభించారు.మొదటి స్త్రీ శక్తి బస్ టికెట్ ను మాతృమూర్తి బొజ్జల బృందమ్మ కి ఇచ్చారు.ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ కావడంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు చాలా సంతోషంగా ఉండారాని తెలిపారు.అదే విధంగా శ్రీకాళహస్తిలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఏ విధంగా అయితే పాలన సాగించారు అదేవిధంగా పాలన సాగిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని,రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అణిచివేసామని ప్రజలకు సంక్షేమం, మౌలిక వసతులు కల్పించడం కోసం కృషి చేస్తున్నామని తెలిపారుఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు నాయకులు కార్యకర్తలు ప్రజలు రవాణా అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. రెవిన్యూ శాఖలో ప్రతిభ చూపిన అధికారులకు ప్రశంసా పత్రాలు ఎమ్మెల్యే అందజేశారు. 2047 స్వర్ణాంధ్ర, స్వర్ణ శ్రీ కాళహస్తి లక్ష్యాలకు అనుగుణంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకెళుతున్నామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి ఆధ్యాత్మిక పర్యాటక ఎలక్ట్రానిక్ నాలెడ్జ్ హబ్ గా బహుముఖ అభివృద్ధి చెందుతుందని ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు జాతీయ గీతాలు, భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం ఎమ్మెల్యే పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఆర్డీవో కార్యాలయంలో మొక్కలు నాటారు. రెవెన్యూ శాఖలో ప్రతిభ చూపిన అధికారులకు ప్రశంస పత్రాలు ను ఎమ్మెల్యే అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం రాష్ట్రం అత్యున్నత పురోగతి సాధిస్తుందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర స్వర్ణ శ్రీ కాళహస్తి లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి పథంలో సాగుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాఠశాలలో హాస్టల్లో మార్పులు తెచ్చామని, గ్రామాల్లో స్వచ్ఛమైన పా, తాగునీరు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ స్వర్ణ శ్రీకాళహస్తి లక్ష్యంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. శ్రీకాళహస్తి ఆధ్యాత్మిక పర్యాటక ఎలక్ట్రానిక్ నాలెడ్జ్ హబ్ గా బహుముఖ అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు జనార్ధన్ రాజు, టిడిపి నాయకులు చెంచయ్య నాయుడు, ముని రాజా నాయుడు, చలపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండలంలో విస్తృత పర్యటన

చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

టి.నర్సాపురం స్వర్ణసాగరం

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుక్రవారం టి. నర్సాపురం మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు,ఉదయం బొర్రంపాలెం ప్రభుత్వ హైస్కూల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇరువురు జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. విద్యార్థులకు ఉద్దేశించి దేశభక్తి, క్రమశిక్షణ, కష్టపడి చదవడం యొక్క ప్రాముఖ్యతపై ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు,తరువాత వీరభద్రపురం గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే, ఎంపీని గ్రామస్తులు పూలమాలలతో ఘనంగా స్వాగతించారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించారు,ఆ తర్వాత వెలగపాడు, తిరుమలదేవి పేట గ్రామాల్లో సిసి రోడ్లను ప్రజల వినియోగానికి అందించారు. తిరుమలదేవి పేటలో స్వచ్ఛమైన తాగునీటి కోసం కొత్త బోరు పనులకు శ్రీకారం చుట్టారు. ప్రజలతో మాట్లాడి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు,జగ్గవరం గ్రామంలో పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరించి, ఆయన ఆత్మబలిదానాన్ని స్మరించారు. అనంతరం జగ్గవరం, గుడ్లపల్లి గ్రామాల్లో కూటమి నాయకుడు బొంతు సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి, వారి సమస్యలను ఆరా తీశారు,టి. నర్సాపురం గ్రామంలో కూటమి నాయకుడు ప్రభాకర్ రావు మరణించడంతో, ఆయన కుటుంబ సభ్యులను



కలసి ప్రగాఢ సానుభూతి తెలిపారు, అవసరమైన సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు,తరువాత జంగారెడ్డిగూడెం ఆర్టీసీ బస్ డిపోలో 'స్త్రీ శక్తి' పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సేవలను ప్రారంభించారు,ఈ సందర్భంగా బస్సులో ప్రయాణించిన మహిళలతో మాట్లాడి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు,ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం కోటం ప్రభుత్వ లక్ష్యం,చెప్పిన మాట తప్పక నెరవేర్చడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నాం. అభివృద్ధి, సంక్షేమం రెండు చక్రాల్లా ముందుకు నడవాలని మేము నమ్ముతున్నాం, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు చేస్తాం" అని అన్నారు,ఈ పర్యటనలో కూటమి నేతలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

శ్రీసిటీ, స్వర్ణ సాగరం ఆగస్టు 15, 2025:





79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం శ్రీసిటీలో ఎంతో ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. స్థానిక బిజినెస్ సెంటర్ ప్రాంగణం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీసిటీ ఇన్చార్జి డీఎస్పీ జి.చెంచుబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. శ్రీసిటీ సెక్యూరిటీ సిబ్బంది కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి, ఇతర విశిష్ట అతిథులకు శ్రీసిటీ సెక్యూరిటీ %ఁ% విజిలెన్స్ హెడ్ వై.రమేష్ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చెంచుబాబు మాట్లాడుతూ, మన దేశ స్వాతంత్ర్యం కొరకు అనేక బాధలను భరించి, అకుంఠిత దీక్షతో పోరాడిన సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, ప్రభుత్వ చర్యలను బలోపేతం చేసే దిశగా ప్రతిఒక్కరు మద్దతుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శ్రీసిటీ వేగవంతమైన అభివృద్ధిని ప్రశంసిస్తూ, వెనుకబడిన ప్రాంతంలో పుష్కలంగా ఉపాధి అవకాశాలను అందించడానికి శ్రీసిటీ యాజమాన్యం చేస్తున్న కృషిని ఆయన అభినందిస్తూ, స్థానిక ప్రజలంతా వారికి చేదోడు వాదోడుగా ఉంటూ, మరింత సామాజిక, ఆర్థికాభివృద్ధిని పొందాలని కోరారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో శ్రీసిటీ పారిశ్రామిక కుటుంబానికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మన దేశాన్ని అత్యుత్తమ దేశంగా మరియు స్వేచ్ఛ, శాంతి, ఐక్యతతో సంతోషంగా జీవించేందుకు అనువైన మంచి ప్రదేశంగా మార్చడానికి మనమంతా కంకణబద్ధులు కావాలని కోరారు. ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా ఫర్ వరల్డ్' మరియు 'ఆత్మ నిర్భర్ భారత్' పథకాలకు అనుగుణంగా, వివిధ రంగాలలోని 240 తయారీ పరిశ్రమలకు నిలయంగా మారడంతో పాటు ఉద్యోగాల కల్పనకు ఉత్తేజాన్ని ఇవ్వడం, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా శ్రీసిటీ తన వంతు కృషి చేస్తుందని అన్నారు . స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చుట్టు పక్కల గ్రామాల నుంచి మహిళలు, చిన్నారులు చురుగ్గా పాల్గొనడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. విధుల్లో విశేష సేవలను గుర్తిస్తూ, శ్రీసిటీలోని సెక్యూరిటీ, హౌస్ కీపింగ్, ల్యాండ్‌స్కేపింగ్, ఇంజనీరింగ్, ఫోటోగ్రఫీ వంటి వివిధ విభాగాలకు చెందిన 38 మంది సిబ్బందికి, 'ఉత్తమ పనితీరు' అవార్డులను ముఖ్య అతిధి అందచేశారు. స్వాతంత్ర్య దిన వేడుకల్లో భాగంగా మల్లవారిపాళెం (తూర్పు), ఆరూరు గ్రామాలకు చెందిన యువతీ య-ువకులు ప్రదర్శించిన కరాటే, కరగాట్టం, కోలాట నృత్యా కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇంకా, వివిధ పరిశ్రమలు, శ్రీసిటీ సెజ్ డెవలప్మెంట్ కమిషనర్ కార్యాలయం, హెచ్ఆర్డీ అకాడమీ, ట్రిపుల్ ఐటీ, క్రియా యూనివర్సిటీ, చిన్మయ విద్యాలయ, అకార్డ్ స్కూల్, శ్రీసిటీ పరిసర అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

# రోగులకు మెరుగైన సేవాలందించడమే మా ధ్యేయం

## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ,, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఉద్ఘాటన

## పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న చిత్తూరు ఎంపీ, ,ఎమ్మెల్యే

పలమనేరు (శ్రీ రంగరాజపురం) స్వర్ణ సాగరం: (ఆగస్టు 15)



పలమనేరు ఏరియా ఆసుపత్రిని అన్ని రకాల సేవలు అందించే జిల్లా ఆసుపత్రిగా (అప్ గ్రేడేషన్) అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు,పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి సంయుక్తంగాతెలియజేశారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన గార్డెన్, ఆక్సిజన్ ప్లాంట్, టేబుల్స్, చైర్స్ ను ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని వార్డులను పరిశీలించారు . తర్వాత ఆసుపత్రిలో నిర్వహించిన అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. అంతకుముందు ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి అజెండాలో పొందుపరచిన 11 అంశాలకు ఆమోదం తెలిపారు ఎంపీ ఎమ్మెల్యేలు. ఆసుపత్రికి అవసమైన సోలార్ సిస్టమ్, వైద్య సిబ్బంది కొరత, యూనిఫామ్స్ కొనుగోలు, స్టేషనరీ కొనుగోలు, రికార్డులు భద్రపరచడానికి అవసమైన వసతి సముదాయాలకు సంబంధించిన అంశాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ మమతారాణి ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. దీనికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని, రోగుల పట్ల సిబ్బంది మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని సూచించారు . ఆసుపత్రికి వచ్చే కేసులను రెఫర్లు చేయకుండా స్థానికంగానే సేవాలందించేలా చూడాలన్నారు. ఓపి సేవలతో పాటు ఎమర్జెన్సీ కేసుల తాకిడి ఎక్కువగా ఉన్న ఈ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం, బ్లడ్ బ్యాంక్, ట్రామా కేర్ సేవలన్నీ అందేలా ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని, అందుకు అవసమైన ఎస్టిమేషన్ లు త్వరగా రూపొందించాలని సూచించారు. అనంతరం పలువురు సిబ్బందిని వారు అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణా రెడ్డి, బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు అర్వీ బాలాజీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్, చంద్రకళ, వైద్యులు శారదా దేవి, సుబ్రహ్మణ్యం, యుగంధర్, మీనాక్షి లతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

# చంద్రన్న పాలనలో మహిళలకు పెద్ద పీట




## ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

కోట స్వర్ణసాగరం ఆగస్టు 15

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళలకు పెద్దపీట వేస్తున్నారని,చంద్రబాబు నాయుడు పాలనలో మహిళలు చిరునవ్వులు చిందిస్తున్నారని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కోటలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకమైన స్త్రీ శక్తి పథకాన్ని ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా అమలు చేసి మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. మహిళలు,ట్రాన్జెండర్లు తమ గుర్తింపు కార్డును చూపించి రాష్ట్రంలో ఏ చోటుకైనా ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. ఈ పథకంలో పల్లె వెలుగు,అల్ట్రా పల్లె వెలుగు,సిటీ ఆర్డినరీ,మెట్రో ఎక్స్ప్రెస్,అల్ట్రా ఎక్స్ప్రెస్ ఈ ఐదు రకాల బస్సుల్లో మహిళలకు మరియు ట్రాన్స్ జెండర్ లకు ప్రయాణం ఉచితమని తెలిపారు.మహిళలు ఆధార్,రేషన్, ఓటర్, పాన్ కార్డు, వీటిలో ఏదైనా ఒక కార్డును చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు.ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుతో రాష్ట్రమంతా మహిళలు చంద్రబాబు నాయుడుకు,కూటమి ప్రభుత్వానికి ఆనందంతో కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం కానుకగా రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం ఎంతో సంతోషదాయకమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలను దృష్టిలో పెట్టుకుని ఉచిత సిలిండర్లు పథకం,తల్లికి వందనం పథకం,స్త్రీ శక్తి పథకాలను చంద్రబాబు నాయుడు అమలు చేసి రాష్ట్ర మహిళల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు.ఈ కార్యక్రమంలో కోట మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి,నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,తిరుమల శెట్టి కోటేశ్వరరావు, ఎంపీటీసీలు షంషుద్దీన్,దారా సురేష్ టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రావణమాసం 4వ శుక్రవారం శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లీ దర్శనం..!

## 400 కేజీల నిమ్మకాయలతో పోలేరమ్మ దర్శనం.....!



స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 15.

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం నాయుడుపేట నడిబొడ్డున ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ నమ్మకాల అలంకారముతో ఈరోజు దర్శనం ఇచ్చారు శ్రావణమాసం నాలుగు శుక్రవారం సందర్భంగా ఈరోజు నాయుడుపేట పోలేరమ్మను నిమ్మకాయలతో అలంకరించారు. అనంతరం భక్తులు శ్రీ శ్రీ పోలేరమ్మను సందర్శించుకుని వారి మొక్కలను చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు ప్రసాదాలతో నైవేద్యాలతో కానుకలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముని సురేష్ అమ్మవారితోపాటు అమ్మవారి ఆలయాన్ని నాలుగు వందల కేజీల నిమ్మకాయలతో ప్రత్యేకంగా అలంకరించారు నాయుడుపేట పట్టణ ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందించారు.

# చిత్తూరులో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్. చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావులి,

చిత్తూరు: (శ్రీ రంగరాజపురం) స్వర్ణసాపురం:( ఆగస్టు 15)



జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ లో శుక్రవారం సాయంత్రం స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం బస్సులో మంత్రి, చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ లు బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ లో భాగంగా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని సుమారు 2.6 కోట్లమంది మహిళలు ఆడపిల్లలు ట్రాన్స్ జెండర్ల కు ఐదు రకాల ఆర్టీసీ బస్ సర్వీసులో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ పలువురు ఆర్టీసీ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నాయుడుపేట సీఐ కి అవార్డు..

## ఉత్తమ సేవా అవార్డు అందుకున్న సిఐ ఎం బాబి.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 15.




తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలో నాయుడుపేట లో సీఐ ఐకా బాధితులు నిర్వహిస్తున్న ఎం బాబి కి ఉత్తమ సేవ అవార్డు అందించారు. ఇది నిర్వహణలో ప్రతిభను కనబరిచిన నాయుడుపేట సీఐ ఎం బాబీకి ఉత్తమ సేవ అధికారిక అవార్డు అందుకున్నారు. తిరుపతిలో ఈరోజు జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ మరియు మంత్రి ఆనం నారాయణరెడ్డి మరియు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నాయుడుపేటలో అతి తక్కువ సమయంలోనే అనేక నేరాలను నియంత్రణ చేశారు. అదే విధంగా నాయుడుపేటలో గంజాయి నిర్మూలనకి ముఖ్యపాత్ర వహించారు. అదేవిధంగా వివిధ కేసులను ఆయన ఛేదించారు అతి తక్కువ సమయంలోనే అనేక కేసులను ఛేదించి ప్రతిభను కనబరిచారు.

# స్వాతంత్ర సమరయోధుడు మిరియాల వెంకటనారాయణ ను సన్మానించిన నేతలు.




స్వర్ణ సాగరం నాయుడుపేట ఆగస్టు15.

79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాయుడుపేట పట్టణానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు మిరియాల వెంకటనారాయణ ను నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నేతలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మిరియాల వెంకటనారాయణకు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి,సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు పెసల రాజబాబు,నాయకులు గోవా మాధవయ్య, విన్నమాల బాలసుబ్రమణ్యం, ఉపాధ్యాయులు గడదాసు తదితరులు పాల్గొన్నారు.

# డక్కిలి పోలీస్ స్టేషన్ నందు 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

స్వర్ణ సాగరం ప్రతినిధి డక్కిలి



తిరుపతి జిల్లా డక్కిలి మండలం పోలీస్ స్టేషన్ నందు స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ రావు మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవం రోజు ప్రతి ఒక్కరు స్వేచ్ఛ భావన పుంజుకోగలగాలని స్వతంత్రం మనకు దక్కిన అమూల్యమైన రోజు అని,మన దేశవాసులు ఆశతో అంకితభావంతో ముందుకు సాగాలని తెలియజేస్తూ,భారత దేశ స్వతంత్రం కోసం పోరాడిన వీరులు ప్రతి ఒక్కరికి శ్రద్ధాంజలి తెలిపారు.అదేవిధంగా స్వతంత్ర సమరం మన యొక్క గర్వ కథగా భావిస్తూ,ఈ 79 స్వతంత్రం దినోత్సవం నాడు మన దేశ ప్రగతికి ప్రతి ఒక్కరు మనస్ఫూర్తిగా అంకితభావంతో కృషి చేయాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డక్కిలి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణసాగరం



# స్వాతంత్ర సమరయోధుల ఫలితమే నేడు ఈ వేడుక..





## ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్

శ్రీ రంగరాజపురం: స్వర్ణసాగరం: (ఆగస్టు 15)

నాడు స్వాతంత్రం రావడానికి ఎందరో మహానుభావులు కృషి చేశారని, ఆ కృషి ఫలితమే నేడు దేశం సస్యశ్యామలంగా స్వాతంత్ర దిన వేడుకలు జరుపుకోవడానికి అవకాశం ఏర్పడిందని ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ స్పష్టికరించారు. శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన జండా వందన కార్యక్రమాన్ని ఎంపీపీ సరిత జనార్ధన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జండా వందనం చేశారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం, ఎస్ ఆర్ పురం మండల కేంద్రంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఎగరవేసిన ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వి. ఏం థామస్ గారు. వచ్చే 80 వ స్వతంత్ర దినోత్సవ నాటికి ఎస్ ఆర్ పురం మండలంలోని పరిశ్రమల ద్వారా చదువుకున్న యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తాం.. అని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ గారు హామీ ఇచ్చారు. ఇప్పటికే గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో మూడు పరిశ్రమలకు స్థలాన్ని పరిశ్రమ ప్రతినిధులు పరిశీలించారు. పాలిహౌస్, బయోటెక్..., క్లాసిక్ టూల్స్ ఈ మూడు పరిశ్రమలు తొందర్లోనే పనులు ప్రారంభం అవుతాయి చదువుకున్న యువతీ యువకులకు పరిశ్రమల ద్వారా ఉపాధి భరోసా కల్పిస్తామని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ గారు ప్రస్తావించారు. అనంతరం స్వతంత్ర సమరయోధుల సేవలను ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ గారు కొనియాడారు అనంతరం విద్యార్థులు వివిధ దేశభక్తి గీతాలు డాన్స్ వేసి అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మురళీమోహన్, తాసిల్దార్ లోకనాథ పిల్లై, ఎస్సై సుమన్ ఏపీవో లలిత, ఏపిఎమ్ రోజా, ఎంఈఓలు అరుణాచల%శీ%, సబర్మతి, నాయకులు రాజశేఖర్ నాయుడు,, మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు, తెలుగు యువత నేత పైనేని మురళి, తదితర నేతలు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అవయవ దానం చేసిన కుటుంబ సభ్యులు.

నాగలాపురం -స్వర్ణ సాగరం ఆగస్టు 15:



నాగలాపురం మండలం వినోబా నగర్ గ్రామానికి చెందిన ఎ.గంగన్ (55) శుక్రవారం బ్రెయిన్ బ్రెడ్ తో మరణించినట్లు చెన్నై జి.హెచ్ వైద్యులు నిర్ధారించారు.మృతుడు గంగన్ అవయవాలను దానం చేయడానికి అతని భార్య మంజుల అంగీకారం తెలిపింది.దీంతో జి.హెచ్ వైద్యులు రెండు కిడ్నీలు,ఓ ఎముక ఆపరేషన్ చేసి తీసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.గంగన్ అంత్యక్రియలు శనివారం ఉదయం 8.00 గంటలకు జరుగుతుందని తెలిపారు.

## విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ

నాగలాపురం -స్వర్ణ సాగరం ఆగస్టు 15:



స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నాగలాపురం మండలం గొల్లవారి కండ్రిగ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు తమిళనాడు ఊతుకోటకు చెందిన సంతోష్ అండ్ ఎన్కో షాపు వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు ఉచితంగా అందించారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెంచురామయ్య విద్యార్థులకు పెన్ను,పెన్సిల్ వంటి విద్యా సామాగ్రిని అందించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు సహాయం చేసిన సంతోష్ షాప్ యాజమాన్యానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు,గ్రామస్తులు అభినందనలు తెలిపి ఎక్కడో దూరం ప్రాంతమైన తమిళనాడు నుండి తమ విద్యార్థులను గుర్తించి ప్లేట్లు గ్లాస్ లు అందించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్లస్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నాగలాపురం -స్వర్ణ సాగరం,ఆగస్టు 15:




నాగలాపురం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్లస్లో ప్రధానోపాధ్యాయులు కస్తూరయ్య ఆధ్వర్యంలో పాఠశాల కమిటీ చైర్మన్ డి. అయ్యప్ప, పడమర హరిజనవాడ పాఠశాల చైర్మన్ సుబ్రహ్మణ్యం మేజర్ పంచాయతీ సర్పంచ్ చిన్నదోరై సుధ అధ్యక్షతన పాఠశాల ఆవరణంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా ప్రధా నోపాధ్యాయులు పూడి.కస్తూరయ్య మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు దేశ భవిష్యత్తుకు పునాదులు వేయాలని తెలియజేశారు. పాఠశాల పురాభివృద్ధికి పాఠశాల చైర్మన్, గ్రామ సర్పంచ్,గ్రామ ప్రజలు, విద్యార్థులు,తల్లిదండ్రులు ప్రోత్సాహం మరువలేనిదని పాఠశాల అభివృద్ధికి సర్వతో ముఖాభివృద్ధికి అందరూ తోడ్పడడం చాలా అభినందనీయమని తెలియజేశారు.పాఠశాలలో గత సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు గిరిధర్ నగదు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థుల ఆత్మస్థైర్యం కోసం కర్ర సామును,సాంస్కృతి కార్యక్రమాలను ప్రదర్శించారు.

## బంగారుపాళ్యం సబ్ -రిజిస్టార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బంగారుపాళ్యం.స్వప్నసాగరం.ఆగస్టు 15



బంగారుపాళ్యం సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశిన సీనియర్ అసిస్టెంట్ విజయ్, బంగారుపాళ్యం మండల దస్తావేజు లేఖలు సంఘం అధ్యక్షులు బుసా నాగరాజ గౌడ్ లు అనంతరం జండా వందనం చేసిన విజయ్, బుసా నాగరాజు గౌడ్, దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు

## ఘనంగా79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



వి.కోట స్వర్ణ సాగరం ఆగస్టు 15:

చిత్తూరు జిల్లా వి.కోటమండలం మేజర్ పంచాయతీ సర్పంచ్ పి.ఎన్.లక్ష్మమ్మ ఆధ్వర్యంలో వీకోట పంచాయతీ ఆఫీస్ నందు 79వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.అందులోభాగంగా త్రివర్ణ పతాకము జెండానుముందుగా ఎగరవేసి పంచాయతీ కార్మికులకు స్వీట్లు పంచిపెట్టారు,పరిశుద్ధ కార్మికులకు కొత్త పాదరక్షకులు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో వికోట మేజర్ పంచాయతీ ఈవో శ్రీనాథ్ రెడ్డి,వీకోట పంచాయతీ 5 వ వార్డ్ మెంబెర్ కే.కుమార్ రాజు, వార్డు సభ్యురాలు మంజుల,వేణు ఆచారి, విశాలాక్షి, పంచాయితీ బిల్ కలెక్టర్ సాదిక్ , జహీర్ భాష , పృథ్వి, కృష్ణ, బాబన్న , సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల ఫలితమే నేడు ఈ వేడుక..





### ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్

శ్రీ రంగరాజపురం: స్వర్ణసాగరం: (ఆగస్టు 15)

నాడు స్వాతంత్రం రావడానికి ఎందరో మహానుభావులు కృషి చేశారని, ఆ కృషి ఫలితమే నేడు దేశం సస్యశ్యామలంగా స్వాతంత్ర దిన వేడుకలు జరుపుకోవడానికి అవకాశం ఏర్పడిందని ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ సృష్టికరించారు. శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన జండా వందన కార్యక్రమాన్ని ఎంపీపీ సరిత జనార్ధన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జండా వందనం చేశారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం, ఎస్ ఆర్ పురం మండల కేంద్రంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఎగరవేసిన ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వి. ఏం థామస్ గారు. వచ్చే 80 వ స్వతంత్ర దినోత్సవ నాటికి ఎస్ ఆర్ పురం మండలంలోని పరిశ్రమల ద్వారా చదువుకున్న యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తాం.. అని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ గారు హామీ ఇచ్చారు.

ఇప్పటికే గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో మూడు పరిశ్రమలకు స్థలాన్ని పరిశ్రమ ప్రతినిధులు పరిశీలించారు. పాలిహౌస్, బయోటెక్..., క్లాసిక్ టూల్స్ ఈ మూడు పరిశ్రమలు తొందర్లోనే పనులు ప్రారంభం అవుతాయి చదువుకున్న యువతీ యువకులకు పరిశ్రమల ద్వారా ఉపాధి భరోసా కల్పిస్తామని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ గారు ప్రస్తావించారు. అనంతరం స్వతంత్ర సమరయోధుల సేవలను ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ గారు కొనియాడారు అనంతరం విద్యార్థులు వివిధ దేశభక్తి గీతాలు డాన్స్ వేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మురళీమోహన్, తాసిల్దార్ లోకనాథ పిల్లై, ఎస్సై సుమన్ ఏపీవో లలిత, ఏపిఎమ్ రోజా, ఎంఈఓలు అరుణాచల%శీ%, సబర్మతి, నాయకులు రాజశేఖర్ నాయుడు,, మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు, తెలుగు యువత నేత పైనేని మురళి, తదితర నేతలు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎం. ఎల్. ఏ. మురళీమోహన్



కాణిపాకం, ఆగస్టు 15 స్వర్ణ సాగరం

ఐరాల మండలం, కాణిపాకం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకుల్లో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గోన్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మురళీమోహన్ , హాజరై నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజల సమక్షంలో జాతీయ జెండా ఎగుర వేసి జెండా వందనం సమర్పించారు. ముందుగా మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం , కాణిపాకం పంచాయత్ ఆఫీస్ నందు,కాణిపాకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం సమర్పించారు. ఈ సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ గారు ప్రసంగిస్తూ పూతలపట్టు ప్రజానీకానికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో మహానుభావులు త్యాగ ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని గుర్తు చేసారు. వారి ఆశయాలను గుర్తు చేసుకుంటూ, వారు చూపిన మార్గంలో నడుస్తూ దేశం, రాష్ట్ర అభివృద్ధికి మత, కుల, ప్రాంతం వంటి భేధం లేకుండా కలిసి కట్టుగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు, కాణిపాకం పంచాయతీ సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, కాణిపాకం మాజీ ఆలయ చైర్మన్ మణి నాయుడు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో మహానుభావుల త్యాగల ఫలితమే79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




స్వర్ణ సాగరం గుడిపాల ఆగస్టు 15:

ఎందరో మహానుభావుల త్యాగల ఫలితంగానే నేడు స్వేచ్ఛ -స్వాతంత్రం అనుభవిస్తున్నామని గుడిపాల సర్పంచ్ రవి రెడ్డి శేఖర్ నాయుడు లు అన్నారు. గుడిపాల పంచాయతి కార్యాలయ ఆవరణలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం కనివిని ఎరుగని విధంగా నిర్వహించారు. ఈ సందర్బంగా రవి రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్బగా రవి రెడ్డి శేఖర్ నాయుడు లు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగల ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరవలేనివాన్నారు. స్వాతంత్ర వేడుకలను నిరాడబరంగా జరుపుకుంటున్నామని చెప్పారు. త్యాగమూర్తులను స్మరించుకోవడం అందరి కర్తవ్యమని, దేశంలో అమలవుతున్న ప్రజాస్వామ్య వ్యవస్థ రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది డిజిటల్ ఆసింటెంట్ ప్రశాంత్ ఆసిటెంట్ ఇంజనీర్ హర్ష వెల్ఫేర్ ఆసిటెంట్ స్వాతి మహిళా పోలీస్ పావని గారు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ దగుమళ్ళ ప్రసాద్ రావు ని కలిసిన జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు



ఐరాల, ఆగస్టు 15 స్వర్ణ సాగరం

ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు ని కలిసిన జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు. ఐరాల శుక్రవారం చిత్తూరు ఎంపీ కార్యాలయం నందు ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి వి. సుచిత్ర కన్నయ్య నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలవతో ఘనంగా సన్మానించారు. సుచిత్ర ఎంపీ తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజల్లో ఆనందాల వెలువెత్తుతున్నాయని తెలియజేశారు.

## యువతను ప్రోత్సహిద్దాం గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం,సర్పంచ్ సురేందర్ రెడ్డి..

### దంపూరు గ్రామంలో ఘనంగా 79 వ స్వాతంత్ర వేడుకలు..



విడవలూరు, స్వర్ణ సాగరం ఆగస్టు 15..

మండలంలోని దంపూరు గ్రామం నందు ప్రభుత్వ పాఠశాల నందు 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ పాఠశాల యాజమాన్యంతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం పాఠశాల విద్యార్థులు స్వతంత్ర పోరాట యోధుల గురించి మాట్లాడారు, విద్యార్థులకు సర్పంచ్ మిఠాయిలు పంచిపెట్టారు, అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న ముందుండి వాటిని తీర్చేందుకు సహాయపడుతున్నందుకు యువతకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, అదేవిధంగా యువత మాట్లాడుతూ గతంలో ఇదే పాఠశాలలో చదువుకొని నేడు ఈ పాఠశాలలో సేవలు చేసేందుకు సహకరిస్తున్న పాఠశాల యాజమాన్యానికి అదే విధంగా గ్రామంలో యువతకు ఎలాంటి ఆపద సమయాల్లోనైనా నేనున్నాను అంటూ ప్రోత్సాహన్ని అందిస్తున్న గ్రామ సర్పంచ్ సురేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సుమంత్, సాయి,అభిలాష్,శివప్రసాద్,మోహన్,సుకు మార్,విగ్నేష్, సుహాస్, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# కాణిపాకంలో స్త్రీ శక్తి పథకంను ఘనంగా ప్రారంభించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్







## గృహిణి నుంచి విద్యార్థిని, ఉద్యోగిణి వరకు ం ప్రతి మహిళకు ఈ పథకం ఒక వరం : మంత్రి సత్యకుమార్ యాదవ్

## భయమెరగని ప్రయాణం, భారం లేని ఖర్చు ం స్త్రీ శక్తి పథకం మహిళలకు గొప్ప కానుక

కాణిపాకం, ఆగస్టు 15 స్వర్ణ సాగరం

కాణిపాకం,సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకాన్ని శుక్రవారం సాయంత్రం కాణిపాకం అగరంపల్లె ఆర్చ్ వద్ద ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , కలెక్టర్ సుమిత్ కుమార్ , చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు , పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ , చిత్తూరు మేయర్ ఆముద , చుడా చైర్మన్ కటారి హేమలత మరియు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పూజలు చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికులతో ప్రజాప్రతినిధులు కలిసి ప్రయాణించి, కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ మహిళల భద్రత, సౌకర్యం, ఆర్థిక శక్తివంతత కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా గృహిణులు, విద్యార్థినులు, ఉద్యోగిణులు అందరూ ప్రయాణ ఖర్చు భారం లేకుండా సౌకర్యవంతంగా ప్రయాణించవచ్చని తెలిపారు. ఇది కేవలం ఒక పథకం కాదు, మహిళ సాధికారతకు కొత్త అధ్యాయం అని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, దీని ద్వారా మహిళలు స్వేచ్ఛగా, భయమేమీ లేకుండా ప్రయాణించే వాతావరణం ఏర్పడుతుంది అని అన్నారు. అనంతరం పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ..మా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందని,స్త్రీ శక్తి' పథకం మహిళల జీవన విధానాన్ని మార్చే శక్తి కలిగిన సంక్షేమ పథకం అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వెళ్లే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తం కానుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, బంగారుపాలెం మండల అధ్యక్షులు ఎన్.పి. ధరణి నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గిరిధర్ బాబు, ఐరాల జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు, బంగారుపాలెం మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు ,యాదమరి సింగల్ విండో చైర్మన్ చిత్రానాయుడు, కాణిపాకం దేవస్థానం మాజీ చైర్మన్ మణినాయుడు, తవణంపల్లి క్లస్టర్ ఇంచార్జ్ సునీల్ చౌదరి, మాజీ జడ్పిటిసి లతా బాబు నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ నాయుడు, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిట్టెమ్మ ,చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# తిరుపతి క్రీస్తు సంఘ ట్రస్ట్ చైర్మన్ కే.కే సుధీర్ వస్త్రధానాలు



కె వి బి పురం స్వర్ణసాగరం

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తిరుపతి క్రీస్తు సంఘ ట్రస్ట్ చైర్మన్ కే.కే సుధీర్ కె.వి.బి పురం క్రీస్తు సంఘ భవనంలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు,ఉదయం కె వి బి పురం క్రీస్తు సంఘము నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనీ జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ స్వాతంత్ర దినోత్సవ యోధులను ఉద్దేశించి దేశభక్తి, క్రమశిక్షణతో పాటు కె. వి.బి పుర ప్రాంతంలో యేసుక్రీస్తు ప్రభువు అందరికీ ప్రభువు ఆయన త్యాగాలను గురించి క్రైస్తవులుగా పాపమని బానిసత్వంలో చిక్కుకున్న వారిని యేసు క్రీస్తు ప్రభువు వారు స్వాతంత్రం ఇచ్చారని క్రైస్తవుల అనగానే మేలు చేయువారని యేసుక్రీస్తు ప్రభువు వారు మనం అందరం కూడా మాదిరికరంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ప్రాముఖ్యతపై ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు,తరువాత సత్క్రియలు చేయాలని కె వి బి పుర ప్రాంతంలో ఉన్నటువంటి విధువరాలకు క్రీస్తు సంఘ సభ్యులకు అందరికీ తిరుపతి క్రీస్తు సంఘ ట్రస్ట్ చైర్మన్ కె కె సుధీర్ వస్త్ర ధనములను చేయడం జరిగినది అందరికీ స్వీట్లు పంచిపెట్టడం జరిగింది. ఈ కార్య క్రమంలో తిరుపతి ట్రస్ట్ చైర్మన్ కె.కె సుధీర్ కె.వి.బి పురం స్థానిక సంఘ బోధికులు రాస జనసేన పార్టీ కె.వి.బి పురం మండల అధ్యక్షులు థామస్ మురళి ఫర్నిచర్ దంపతులు కె వి బి పుర ప్రాంతంలో దేవుని సేవ చేస్తున్నవంటే దైవ సేవకులు కృష్ణయ్య, సుభాష్ చంద్రబోస్, రవిచంద్రన్, ఆనంద్, గణేష్, తీతు, చంద్రపాల్, జకరయ్య, సెల్ ముద్దు, నాగయ్య వసంతరావు, అనిల్, సెల్వం, ఆనంద్ రావు మారాయి అనేకులు పాల్గొనడం జరిగింది

# కెనమాకునపల్లి స్కూల్ నందు స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు



శాంతిపురం స్వర్ణసాగరం

శాంతిపురం మండలంలోని కెనమాకులపల్లి గ్రామంలో హెల్మెట్రీ స్కూల్ నందు హెచ్ఎం సుమతి అధ్యక్షతన స్వతంత్ర వేడుకలను పిల్లల మధ్య ఘనంగా నిర్వహించారు ముందుగా ఆమె త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు హెచ్ఎంమాట్లాడుతూ స్వతంత్ర వేడుకల గురించి పిల్లలకు అర్థమయ్యే విధంగా వివరిస్తూ ఎందరో మహానుభావులు పోరాడి ప్రాణ త్యాగాలు చేసి మనకు దేశానికి స్వతంత్రం తెచ్చారని ప్రతి ఒక్కరూ స్వతంత్ర సమరయోధులందరికీ రుణపడి ఉండాలని ఈరోజు స్వతంత్ర వేడుకలు జరుపుకుంటున్నామంటే అది సమరయోధులు పోరాటమేనని వాళ్ల ప్రాణ తగినని ఎందరో మహానుభావులు పోరాటాలను ప్రాణ త్యాగాలను వివరిస్తూ వాళ్లకు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుమతి స్కూల్ చైర్మన్ మురళి పిల్లలు పాల్గొన్నారు

# పంచాయతి కార్యాలయ ఆవరణలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం...



స్వర్ణ సాగరం నాగలాపురం ఆగస్టు 15 :

నాగలాపురం మండలంలోని మేజర్ పంచాయతి కార్యాయంలో 79వ స్వాతంత్ర దినోత్సవంను మేజర్ పంచాయతి సర్పంచ్ చిన్నదొరై సుధా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా నాగలాపురం బస్టాండ్ వద్ద ఆటో యూనియన్ నాయకులు మరియు కూటమి నాయకులు తెలుగుదేశం మండల అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి చాక్లెట్ పంచడం జరిగింది,

ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు మొదట గాంధీజి పటానికి పూలమాల వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోదులు పోరాట ఫలితమే నేడు మనం పీల్చుతున్న సేచ్ఛవాయువు అన్నారు. ఈ కార్యక్రంలో పంచాయతి కార్యదర్శి శంకరయ్య,పంచాయతీ వార్డు మెంబర్లు ప్రజా ప్రతినిదులు,కూటమి నాయకులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రశంసలు పత్రం అందుకున్న ఎస్సై

స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

75 వ స్వాతంత్ర వేడుకలు పురస్కరించుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు బుచ్చినాయుడు కండ్రిగ మండల స్థానిక ఎస్సై మంజునాథ నాయుడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస అవార్డు అందుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

# శ్రీవల్లి దేవయాని సమేత సుబ్రమణ్య స్వామి ఆలయానికి పట్టు వస్త్రాలు సమర్పణ



కాణిపాకం , ఆగస్టు 15 స్వర్ణ సాగరం

కాణిపాకం,సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి పట్టు వస్త్రాలు సమర్పణ. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నుండి పాకాల మండలం ఊట్ల వారి పల్లి శ్రీ వల్లి దేవయాని సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి దేవస్థానం బ్రహ్మోత్సవాలు రేపు ఆడికృత్తిక శ్రీ స్వామివారి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలను సమర్పించిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , దంపతులు, వీరితోపాటు చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని తనయుడు వినిల్ దంపతులు సమర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, ఐరాల జడ్పిటిసి సుచిత్ర, సూపర్డెంట్ కోదండపాణి, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంజిమేడు ఎంపీపీ స్కూల్లో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు...



స్వర్ణ సాగరం ఏర్పేడు :-

అంజిమేడు ఎంపీపీ స్కూల్లో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ శుక్రవారం ఉదయం 9గంటలకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. స్పిన్ అండ్ గ్రీన్ స్టార్ ఫర్టిలైజర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ సంస్థ నిర్వాహకులు రీజినల్ మేనేజర్ గంగాధర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. విద్యార్థులకు ఉద్దేశించి దేశభక్తి, క్రమశిక్షణ, కష్టపడి చదవడం యొక్క ప్రాముఖ్యతపై ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు బ్యాగులు ఉచితంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీనివాసా ఫర్టిలైజర్స్ వీరస్వామి రెడ్డి గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి మాజీ ఇండో ప్రెసిడెంట్ ఏపీ కార్జైజేషన్ మాజీ చైర్మన్ శివశంకర్ రెడ్డి గోపాలకృష్ణ పాఠశాల ఉపాధ్యాయులు లీలావతి సురేష్ హేమ గిరిజ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఉత్తమ విఆర్ఓ గా ప్రశంసలు అందుకున్న నలుబోతు శ్రీనివాసులు..



విడవలూరు, స్వర్ణ సాగరం ఆగస్టు 15 :

మండలంలోని చౌక చర్ల గ్రామ విఆర్ఓ గా పనిచేస్తున్న నలుబోతు శ్రీనివాసులు మండల స్థాయిలో ఉత్తమ విఆర్ఓ గా ప్రశంస పత్రాన్ని పొందారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కావలి ఆర్డిఓ సన్నీ. వంశీకృష్ణ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని ఆయన తీసుకున్నారు. గ్రామంలో రైతులకు స్థానిక ప్రజలకు ఆయన ఎంతగానో సేవ చేశారు. గ్రామంలో వృత్తిపట్ల ఆయన చూపిన నిబద్ధతకు ఆయనకు ఉత్తమ విఆర్ఓ అవార్డు వరించింది. ఈ సందర్భంగా స్థానిక మండల రెవెన్యూ అధికారులు తోటి వీఆర్వోలు, కార్యదర్శి సిబ్బంది ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు,



స్వర్ణ సాగరం -తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల (కాసా గార్డెన్) లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి. మాధవి లత, ఉప ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వి. జయశ్రీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధాన అతిథులుగా హాజరైన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి శాంతి దుర్గ, ఎక్సైజ్ సీఐ లావణ్య, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ నాగార్జున రెడ్డి "నయా భారత్ 2025 %-% వికసిత్ భారత్ 2050" లక్ష్యాలపై ప్రసంగించారు.వారు విద్యార్థులకు పోషకాహారం, ఆరోగ్యం, క్రమశిక్షణ, తల్లిదండ్రుల పట్ల ప్రేమ, జీవితంలో ఉన్నత స్థాయి సాధన వంటి అంశాలపై సూచనలు అందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపన్యాసాలు, ఆట పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొని బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో దేశభక్తి గీతాలు, జాతీయ జెండా ఆవిష్కరణ, సాంస్కృతిక ప్రదర్శనలతో మరింత అంగరంగ వైభవంగా జరిగింది.

# ఎందరో మహానుభావుల త్యాగల ఫలితమే79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

స్వర్ణ సాగరం గుడిపాల ఆగస్టు 15:



ఎందరో మహానుభావుల త్యాగల ఫలితంగానే నేడు స్వేచ్ఛ -స్వాతంత్రం అనుభవిస్తున్నామని గుడిపాల మండలంలోని వసంతా పురం సర్పంచ్ రజినీకాంత్ లు అన్నారు. మండలంలోని వాసంతపురం ఆవరణలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం కనివిని ఎరుగని విధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజినీకాంత్ కలసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా రజినీకాంత్ లు మాట్లాడుతూ ఎందరో మహాన-ుభావుల త్యాగల ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మ-రవలేనివాన్నారు. స్వాతంత్ర వేడుకలను నిరాడబరంగా జరుపుకుంటున్నామని చెప్పారు. త్యాగమూర్తులను స్మరించుకోవడం అందరి కర్తవ్యమని, దేశంలో అమలవుతున్న ప్రజాస్వామ్య వ్యవస్థ రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సురేంద్ర బాబు సచివాలమం సిబ్బంది నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం







వాకాడు స్వర్ణసాగరం

దేశానికి స్వాతంత్ర్యం అందించిన ఎందరో అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని వాకాడు మండల అధికారులు సూచించారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించు కొని మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగరవేసి జగౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మువ్వన్నెల జెండా ఒక ఉద్వేగం.. ఒక స్ఫూర్తి అన్నారు. త్రివర్ణ పతాకాన్ని మన తెలుగు వారు రూపొందించడం గర్వకారణం అన్నారు. మహోన్నత వ్యక్తుల త్యాగాలను అందరూ గుర్తుపెట్టుకోవాలని స్వాతంత్ర్య పోరాటాన్ని యువత తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకాడు ఎస్ఐ నాగబాబు, డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ రఫీ, ఎంపీడీవో శ్రీనివాసులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.





# త్రివిక్రమ్‌తో కొత్త సినిమాను ప్రారంభించిన విక్టరీ వెంకటేశ్

'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ చాలా రోజుల తర్వాత తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ గురించి అప్‌డేట్‌ని ఇచ్చాడు. తన తదుపరి చిత్రం దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో చేయబోతున్నట్లు ప్రకటించాడు. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ ప్రాజెక్ట్ నేడు పూజ కార్యక్రామాలు పూర్తి చేసుకుంది. వెంకటేశ్ సోదరుడు సురేష్ బాబు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేశాడు. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్‌ను మొదలుపెట్టబోతుండగా ప్రాజెక్ట్‌కి సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

# 'హరిహర వీరమల్లు' డిజాస్టర్.. జీఎస్టీల కోసం కదులుతున్న బయ్యర్లు.?



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, నటుడు పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన హరిహర వీరమల్లు చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌ను అందుకున్న విషయం తెలిసిందే. రూ.250 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి దాదాపు రూ.100 కోట్ల నష్టం వచ్చినట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పక్కనబెడితే ఈ మూవీ ఇంకా బ్రేక్ ఈవెన్(రూ.200 కోట్లు) కాలేకపోయింది అనే విషయం ప్రస్తుతం బయ్యర్లలో ఆందోళన కలిగిస్తుంది. దీంతో ఈ సినిమా బ్రేక్–ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని ఎవరు భరిస్తారు అనే చర్చ ఇప్పుడు టాలీవుడ్ లో మొదలైంది. విడుదలకు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి హరిహర వీరమల్లు దాదాపు రూ. 100 కోట్ల బిజినెస్‌ని జరిపినట్లు సమాచారం. అయితే ఈ రూ.100 కోట్లకి జీఎస్టీ కింద సుమారు రూ. 18 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. సినిమా విడుదలై హిట్ అయితే పెద్దగా ఈ విషయాన్ని ఎవరు పట్టించుకోరు. కానీ ఫ్లాప్ అయితే బయ్యర్లతో పాటు నిర్మాతలలో కూడా ఈ విషయంపై ఆందోళన ఉంటుంది. ఇక ట్రేడ్ వర్గాల ప్రకారం.. సినిమా బ్రేక్–ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని నిర్మాతే భరించాల్సి ఉంటుంది. దీంతో ఈ విషయంపై బయ్యర్లు నిర్మాతలు కలవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా విడుదలకు ముందు కూడా ఎటువంటి బజ్ లేకపోవడంతో పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ప్రమోషన్స్‌లో పాల్గొనమే కాకుండా ఇచ్చిన రెమ్యూనరేషన్‌లో కొంచెం వెనక్కి ఇచ్చినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





వాకాడు స్వర్ణసాగరం

మండల కేంద్రంలోని ఎన్ జే ఆర్ గిరిజన కాలనీలో గల అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి వర్కర్ శాంతి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రం ఆవరణంలో జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. చిన్నారులకు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి హెల్పర్ కోటమ్మ, చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



# కూలీ దెబ్బకి మొఖం చాటేస్తున్న ప్రభాస్, రామ్ చరణ్.. లోకేష్‌తో సినిమా చేయరా?

రజినీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన పాన్ ఇండియా మూవీ కూలీ, భారీ అంచనాల మధ్య ఆగస్టు 14న రిలీజ్ కాగా, ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. క్రిటిక్స్, ఆడియన్స్ అభిప్రాయం ప్రకారం, 'లియో' కంటే కూడా వీక్ మూవీగా 'కూలీ' నిలిచింది. సినిమాకు సంబంధించిన కథ, స్క్రీన్‌ప్లే, ఎమోషనల్ కంటెంట్ లోపించడం వల్ల సినిమాలో లోకేశ్ మార్క్ కనిపించలేదని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 'కూలీ' చూసిన అనేక మంది అభిమానులు, నెటిజన్లు "ఇది నిజంగానే లోకేశ్ కనగరాజే దర్శకత్వం వహించిన సినిమానా?" అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వరుస హిట్లతో దూసుకెళ్లిన లోకేశ్‌కు, ఈ సినిమా మొదటి పెద్ద ఫ్లాప్ అయ్యిందని ట్రేడ్ అనలిస్టులు పేర్కొంటున్నారు. 'కూలీ' విడుదలకు ముందు ప్రభాస్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు లోకేశ్ కనగరాజ్‌తో సినిమా చేయాలనే ఆసక్తి చూపించారు. ప్రభాస్‌తో 'ఖైదీ 2' తర్వాత సినిమా ఉంటుందని జోరుగా ప్రచారం జరిగింది. అలాగే, 'పెద్ది' తర్వాత రామ్ చరణ్ కూడా లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ లో ఓ సినిమా చేయనున్నట్టు టాక్ వినిపించింది. కానీ 'కూలీ' ఫలితం వెలుగు చూడగానే ఈ ప్రాజెక్టులపై సస్పెన్స్ నెలకొంది. ఫామ్‌లో లేని దర్శకుడితో సినిమాలు చేసి రిస్క్ చేయకూడదనే ఆలోచనతో ఇద్దరూ వెనకడుగు వేసినట్టు ఇండస్ట్రీ టాక్. ఫలితాలతో సంబంధం లేకుండా లోకేశ్ కనగరాజ్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ 'ఖైదీ 2' ను త్వరలో సెట్స్ పైకి తీసుకెళ్లనున్నాడు. కార్తీ హీరోగా రూపొందే ఈ సీక్వెల్‌పై మంచి అంచనాలున్నాయి. కానీ 'కూలీ' ఫలితంతో అది ఎలా రూపుదిద్దుకుంటుందో చూడాలి. ఇటీవలి కాలంలో తెలుగు హీరోలకు తమిళ డైరెక్టర్లతో చేసిన సినిమాలు ఎక్కువగా ఫ్లాప్ అవుతున్నాయి. రామ్ చరణ్ – శంకర్ ('గేమ్ ఛేంజర్') , మహేష్ బాబు %-% మురుగదాస్ ('స్పైడర్'), రామ్ పోతినేని–లింగుస్వామి ('ది వారియర్'), నాగచైతన్య– వెంకట్ ప్రభు ('కస్టడీ') చిత్రాలు ఎలాంటి ఫలితాలు అందించాయో మనం చూసాం. ఇప్పుడు ఈ ట్రెండ్‌ను చూస్తే లోకేశ్ కనగరాజ్‌తో సినిమా చేసిన అలాంటి ఫలితమే వస్తుందని కొందరు జోస్యాలు చెబుతున్నారు. 'ఖైదీ 2'తో ఆయన మళ్లీ ట్రాక్‌లోకి వస్తారని, ఆయన సత్తా ఏంటో చూపిస్తారని ఫ్యాన్స్ అంటున్నారు.

